జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,03,132

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## బాబును కలిసిన కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. కిరణ్ కుమార్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి మధ్య దాదాపు అరగంట పాటు సమావేశం జరిగింది. ఇరువురి మధ్య ఏం అంశాలపై చర్చ జరిగిందన్నది తెలియ రాలేదు. కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా రాజంపేట లోక్ సభ స్థానం నుంచి పోటీ చేశారు. అయితే, వైసీపీ సిట్టింగ్ ఎంపీ మిథున్ రెడ్డి చేతిలో ఆయన ఓటమిపాలయ్యారు.





# జగన్ భక్తుడికి పవన్ రక్ష?



- ఉద్యోగనేత వెంకట్రామిరెడ్డికి పవన్ పేషీ దన్ను
- వెంకట్రామిరెడ్డికి ఆ పెద్దాఫీసరు అండ
- ఇప్పటిదాకా విచారాణాధికారిని నియమించని పెద్దాఫీసరు
- రెడ్డిగారికి శిక్ష పడకుండా ఆ అధికారి అభయహస్తం
- అదే బాబు మాజీ పీఎస్ శ్రీనివాస్‌పై గంటల్లోనే సస్పెన్షన్ ఉత్తర్వు
- శ్రీనివాస్‌పై సస్పెన్షన్ తొలగింపు ప్రక్రియకు మూడునెలల సమయం
- వెంకట్రామిరెడ్డిపై ఇప్పటిదాకా విచారణాధికారిని నియమించని వైనం
- గతంలో జగన్ జమానాలో వెలిగిపోయిన ఆ అధికారికి మళ్లీ అందలం
- ప్రజాప్రతినిధులతో సదరు అధికారి అమర్యాద ప్రవర్తన
- కిందిస్థాయి అధికారులపై దుర్భాష
- పవన్ పట్టించుకోకపోవడంతో చెలరేగుతున్న ఆ అధికారి
- సీఎంఓ మాజీ అధికారి ద్వారా ఇప్పటి సీఎంఓ అధికారికి సిఫార్సు
- తనకు పవన్ దన్ను ఉందంటూ వెంకట్రామిరెడ్డి ప్రచారం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆ శాఖలో ఆయనో సూపర్ బాస్. అనేక శాఖలు నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉంటారు. ముందుగా ఖరారు చేసుకున్న కార్యక్రమాల్లో మినహా, ఆయన పెద్దగా ఎవరినీ కలవరు. దానితో ఆ శాఖలో ఆ సూపర్ బాస్ పెత్తనమే ఎక్కువ. పవన్ కల్యాణ్ నిర్వహించే ఒక శాఖ, ప్రజాప్రతినిధుల అవసరాలతో ముడిపడింది. దానికోసం వచ్చే ప్రజాప్రతినిధులను సదరు సూపర్ బాస్, గంటలతరబడి వెయిట్ చేయిస్తూ అవమానిస్తున్నారట.

ఇక తన కింద పనిచేసే అధికారులు, సిబ్బందిపై నోరుపారేసుకోవడం ఈ సూపర్ బాస్‌కు ఓ అలవాటు. సదరు సారుకు 'నోటిదూల ఆఫీసర'న్న ముద్దుపేరు కూడా చాలకాలం నుంచీ లేకపోలేదు. అసలు సీఎస్‌లను కూడా, ఆయన ఖాతరు చేయరన్న ప్రచారం కొన్నేళ్ల నుంచి ఉంది. అయినా ఉత్తరాది లాబీతో పెత్తనం కొనసాగిస్తున్నారు.

అలాంటి ఈ సూపర్‌బాస్..

ఇప్పుడు జగన్‌కు భక్తుడైన వెంకట్రామిరెడ్డి అనే ఉద్యోగ సంఘ నేతను వెనకేసుకువస్తున్నారు. ఆయనపై ఎలాంటి శిక్ష పడకుండా ఉండేలా చక్రం తిప్పుతున్నారు. జగన్ జమానాలో సైతం సదరు సూపర్‌బాస్ ఒక వెలుగు వెలిగారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పెన్షన్లు ఇప్పించి, వారితో వైసీపీకి ఓట్లు వేయించాలని తెగ తపన పడ్డారు. అప్పుడే ఉద్యోగ సంఘం నేత రెడ్డిగారికీ–ఆయనకు బాదరాయణ బంధం ఏర్పడింది.

ఇది అటు తిరిగి ఇటు తిరిగి.. 'రెడ్డిగారికి పవన్ రక్ష ఉంద'న్న సంకేతాలకు కారణమవుతోంది. అది అబద్ధమైనప్పటికీ, సచివాలయ ఉద్యోగుల్లో వినిపిస్తున్నది ఇదే. సీఎస్..సీఎంఓ ఆదేశించినా, రెడ్డిగారి ఫైలు అంగుళం కూడా కదలలేదంటే మరేం అనుకోవాలి? ఎన్నికల ముందు జగన్ గెలుపు కోసం, కాళ్లకు బలపాలు కట్టుకుని జిల్లా పర్యటనలు మిగతా.. 3లో

## 22 నుంచి అమరావతి డ్రోన్ సమ్మిట్

- దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధుల హాజరు
- రెండురోజుల సదస్సు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఔత్సాహికుల కొరకు డ్రోన్ హ్యాకథాన్
- నేటి నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు
- ముగ్గురు విజేతలకు నగదు బహుమతి
- 22న సాయంత్రం కృష్ణా తీరంలో అతి పెద్ద డ్రోన్ షో నిర్వహణ
- పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్, డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె. దినేష్ కుమార్ల వెల్లడి
- డ్రోన్ జాతీయ సదస్సు లోగోల ఆవిష్కరణ




అమరావతి,మహానాడు: ఈ నెల 22–23వ తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్–2024 జాతీయ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.

ఆదివారం ఫైబర్‌నెట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సదస్సుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే డ్రోన్స్ రాజధానిగా మార్చాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని, మిగతా.. 2లో

## రుణమాఫీపై మా వాగ్దానం నెరవేర్చాం

- 27 రోజుల్లో 22.22 లక్షల రైతులకు చెందిన రూ.17,869 వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్,మహానాడు: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చింది. క్షేత్రస్థాయి పరిస్థితులను భిన్నంగా వచ్చిన మీ (ప్రధానమంత్రి) ప్రకటన వేదనకు, ఆశ్చర్యాన్నికి గురి చేసింది. తెలంగాణలో రూ.2 లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసింది.

తొలుత 2024, జులై 18న రూ.లక్ష వరకు రుణాలున్న 11,34,412 మంది రైతుల ఖాతాలకు రూ.6,034.97 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. తర్వాత జులై 30వ తేదీన 6,40,823 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.6,190.01 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆగస్టు 15వ తేదీన 4,46,832 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.5,644.24 కోట్లను మిగతా.. 2లో

## ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా?





- ఈటెల అంగి మారింది కానీ వాసన మారలేదు
- ధైర్యం ఉంటే కేసీఆర్, హరీష్, ఈటెల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి
- నూతనంగా ఎంపికైన ఇంజనీర్లకు, శిల్పకళా వేదికలో.. ప్రభుత్వ ఆర్డర్ కాపీలు అందించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: వివిధ శాఖలకు సంబంధించి నోటిఫికేషన్లు ఇచ్చిన ఆనాటి ప్రభుత్వం మీ ఉద్యోగాలు ఇవ్వడం బాధ్యతగా భావించలేదు. ఉద్యోగాల కోసం నిరీక్షించి నిరీక్షించి ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే పరిస్థితి. నిరుద్యోగ జంగ్ సైరన్ మోగించిన నాడు.. వాళ్ల ఉద్యోగాలు ఊడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని నేను చెప్పా. మా మాటపై నమ్మకం ఉంచి కాంగ్రెస్‌ను గెలిపించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 90రోజుల్లోనే మేం ప్రమాణ స్వీకారం చేసిన చోటే, 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. దసరా పండగ నేపథ్యంలో, తెలంగాణలో ప్రతీ కుటుంబంలో ఆనందం చూడాలని ఇవాళ మరిన్ని నియామక పత్రాలు అందిస్తున్నాం. 1635 మందికి ఇవాళ ఉద్యోగ నియామక మిగతా.. 2లో

## చిన్నారిపై అత్యాచారం జరగలేదు

- చిన్నారి హత్య కేసులో దోషుల్ని వదిలే ప్రసక్తే లేదు
- ఇప్పటికే బాలిక హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్
- బాధిత కుటుంబంతో ఫోన్‌లో మాట్లాడి భరోసానిచ్చిన సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో ఏనాడైనా హత్య, అత్యాచారాలపై జగన్ నోరు మెదిపారా?
- పసిపాప దూరమై నిశ్చేష్టులైన తల్లిదండ్రులని మరింతగా క్షోభ పెట్టకండి
- 100 రోజుల పాలనలో గంజాయి,డ్రగ్స్ ను అరికట్టేందుకు 'నార్కోటిక్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు
- సహచర మంత్రులు ఫరూక్, రాం ప్రసాద్ లతో పుంగనూరు చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ప్రెస్ మీట్ లో హెూం మంత్రి అనిత




అమరావతి,మహానాడు: చిత్తూరు జిల్లా పుంగనూరులో తొలుత అదృశ్యమై అనంతరం హత్యకు గురైన చిన్నారి కేసులో దోషుల్ని మిగతా.. 2లో

## ధర్మవరం పోరులో టీడీపీదే పైచేయి

- కమిషనర్ మల్లికార్జున బదిలీ
- మంత్రి సొంత నియోజక వర్గానికి బదిలీ చేస్తూ ఉత్తర్వు
- పరిటాల పంతమే నెరవేరింది
- మల్లికార్జునను మార్చాలంటూ ధర్మవరం టీడీపీ నేతల పట్టు
- మంత్రి సత్యకుమార్‌కు షాక్

3లో







## రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు!

- దసరా పండుగకు ముందు రోజు పనులకు భూమి పూజ
- 20 నుంచి 25 ఎకరాల్లో భవన సముదాయం
- ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- ఓ కుటుంబంలా చదువుకునేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మాణాలు
- పేదలు వారి బిడ్డలను ఇక్కడ చేర్పించి ప్రచారం చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, మహానాడు: ఈ ఏడాది ఐదువేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని, దసరా పండుగకు ముందు రోజు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన సచివాలయంలో మీడియాతో ఏమన్నారంటే... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైనది.

తెలంగాణ మానవ వనరులు ప్రపంచంతో పోటీ పడేలా కావలసిన నిధులు కేటాయించి విద్యపై దృష్టి పెడతామని చెప్పాం.. ఆ మేరకు పనులు ప్రారంభిస్తున్నాం. 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 12th క్లాస్ వరకు విద్యాబుద్ధులు ఇక్కడ నేర్పిస్తాం. ప్రస్తుతం రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ కళాశాలలు పక్కాభవనాలు లేక మిగతా.. 2లో



04

నవంబర్‌లో టూరిజం పాలసీ



04

విశాఖ ఉక్కు త్యాగాలు మరచిపోవద్దు



04

రుణమాఫీ పై మీవన్నీ అబద్ధాలే!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 07, అక్టోబర్ 2024 ‖


# రుణమాఫీపై మా వాగ్దానం నెరవేర్చాం..

మొదటి పేజీ తరువాయి..
తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 22,22,067 మంది రైతులకు చెందిన రుణ ఖాతాలకు రూ.17,869.22 కోట్లు బదిలీ చేసింది. 27 రోజుల వ్యవధిలోనే 22,22,067 మంది రైతులను రుణవిముక్తులను చేశాం. రైతులపై రుణ భారం లేకుండా చూడడంతో పాటు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకతలో పెంచడంలో వారిని బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనేందుకు రుణమాఫీనే నిదర్శనం. రుణమాఫీ రైతులను బలోపేతం చేయడమే కాదు వారిలో నైతిక స్థైరాన్ని నింపుతుందని మేం గట్టిగా విశ్వసిస్తున్నాం.రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న వారికి రుణమాఫీ వర్తింపజేస్తాం.రూ.2 లక్షలకుపైగా ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మేం మాఫీ చేస్తాం. రుణమాఫీ కోసమే మా ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించింది.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో రూ.31 వేల కోట్ల వరకు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాం.తెలంగాణ రైతులకు మద్దతు నిలవాలని మీకు మీకు విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో సాగు రంగంపై ఆధారపడిన వారు మోస్తున్న ఆర్థిక భారాన్ని ఉపశమనం కలిగించేందుకు సహకరించండి. రైతుల ఆత్మస్థైరాన్ని తగ్గించే బదులు మనం కలిసి వారిలో ఆత్మస్థైరం పెంపొందించేందుకు ప్రయత్నిద్దాం. రైతుల రుణమాఫీకి చెందిన పూర్తి వివరాలను తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి పారదర్శకతతో ఉంచాం. రుణమాఫీ ద్వారా మా అంకిత భావాన్ని చాటుకున్నాం. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా ఇతర రాష్ట్రాలకు ఉదాహారణగా రుణమాఫీ నిలుస్తుంది.తెలంగాణలో రైతు సంక్షేమానికి మీ పూర్తి సహకారాన్ని కోరుతున్నాం.



## జనం జేబుకు కూర'గాయాలు'

● ధరలకు 'వంద'నం

(వాసు)

అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెల కొంది. మరోవైపు నిత్యా వసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగ డంతో పూట గడవని స్థితి.

ఇప్పుడు కూర గాయాల ధరలు పెరగ డంతో జనాలు అవాక్క వుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక, ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు, ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా, ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి 60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో 100 రూపాయలు .. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు 100 రూపాయలు చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఆధునీకరిస్తాం

◆ రాష్ట్ర వ్యాప్తంగా మరో 1500- 2000 తీసుకొస్తాం
◆ నాలుగు నెలల్లోనే శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 11 కొత్త బస్సులను పునరుద్ధరించాం
◆ ఐదు కొత్త బస్సులను ప్రారంభించిన కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం,మహానాడు: ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. నగరంలోని శ్రీకాకుళం వన్ డిపో పరిధిలో ఐదు కొత్త బస్సులను కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిందన్నారు. ఢిల్లీ నుంచి తిరుపతికి ఉన్న ఫ్లైట్ కనక్టవిటీని నిలిపేశారని, తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే తిరిగి దానిని పునరుద్ధరించానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఆరు కొత్త ఫ్లైట్ కనెక్టివిటీ పెంచామని ప్రయాణీకులకు రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడు తున్నామని వివరించారు.

త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సౌకర్యార్థం మరో 1500 నుంచి 2000 బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సోలార్, ఎలక్ట్రిక్ బస్సులను కూడా నడిపించేందుకు చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా కాలుష్యాన్ని నివారించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సంబంధించి ఎమ్మెల్యే గొండు శంకర్ సమస్యలను పరిశీలించారని తెలిపారు. వర్షం కురిసిన సమయంలో నీరంతా కాంప్లెక్స్ ఆవరణలోనే నిలిచిపోతోందని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీనిచ్చారు. గతంలో శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులను సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.45 లక్షలు అందజేశానని గుర్తు చేశారు.

## మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

◆ రూ.1,814 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత కలకలం సృష్టించింది. రాజధాని నగరం భోపాల్ సమీపం లోని ఓ ఫ్యాక్టరీలో, సుమారు రూ.1,814 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని



గుజరాత్ హెూంశాఖ సహాయక మంత్రి హర్ష సంఘవి వెల్లడించారు. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఢిల్లీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ ను చేపట్టి భారీగా డ్రగ్స్ ను పట్టుకున్నారు.ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

# ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా?

మొదటి పేజీ తరువాయి..
పత్రాలు అందించడం సంతోషంగా ఉంది.

మీ చప్పట్లలో మీ సంతోషం, మీ కుటుంబ సభ్యుల ఆనందం కనిపిస్తుంది.ఏళ్లుగా నిరీక్షించిన మీ కల ఇవాళ సాకారమవుతోంది. వందలాది మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. అలాంటి తెలంగాణ పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కాబోతున్నారు. ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. ఇది భావోద్వేగం. ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయు తంగా వ్యవహరించండి. లక్షలాది మంది హైదరా బాద్ ప్రజల దాహార్తిని తీర్చిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లను మీరు ఆదర్శంగా తీసుకోవాలి.

హైదరాబాద్‌లో వందల ఏళ్ల క్రితం నిర్మించిన అద్భుత కట్టడాలున్నాయి. వందేళ్ల అనుభవం ఒకవైపు పదేళ్ల దుర్మార్గం మరోవైపు. నాగార్జున సాగర్, శ్రీరామ్ సాగర్, ఉస్మానియా హాస్పిటల్, ఉస్మానియా యూనివర్సిటీ కట్టిన ఇంజనీర్లను ఆద ర్శంగా తీసుకోండి. కాళేశ్వరం కట్టినవారిని ఆద ర్శంగా తీసుకుంటే కాళేశ్వరం లాగే ఆగమైపోతం.

ఉద్యోగంలో చేరిన నాటి నుంచి పదవీ విరమణ వరకు ఒకే విధంగా వ్యవహరించండి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మీ



అందరిపై ఉంది. తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచుకున్న కేసీఆర్ ... 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్ళకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు?

తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని విద్యార్థి, నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చుకున్నారు. ఇవాళ ముసుగు తొలగిపోవడంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరు. అక్టోబర్ 9న 11,063 ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించబోతున్నాం.ఇది మా చిత్తశుద్ధి.. ఇది మా బాధ్యత.

మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని మేం నిర్ణయం తీసుకున్నాం. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మీ చేతుల మీదుగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ జరగబోతుంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా? మూసీ పరివాహక ప్రజలకు ఇండ్లు కట్టించి వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం. ప్రతీదానికి అడ్డుపడటం కాదు.మూసీ బాధితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి. ఈటెల అంగి మారింది కానీ వాసన మారలేదు. హరీష్, కేటీఆర్ మాట్లాడిందే ఈటెల మాట్లాడుతున్నారు. ఈటెల ఇప్పటికైనా పేదల వైపు నిలబడాలి. ఇలా వచ్చి అలా వెల్లడం కాదు. ధైర్యం ఉంటే కేసీఆర్, హరీష్, ఈటెల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి. వాళ్ల కష్టాలు, బాధలు తెలుస్తాయి.

# చిన్నారిపై అత్యాచారం జరగలేదు

మొదటి పేజీ తరువాయి..
వదిలే ప్రసక్తే లేదని హెూం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. బాలిక హత్య కేసులో ఐదుగురు అనుమానితులను గుర్తించడమే కాకుండా ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు ఆమె స్పష్టం చేశారు.

పుంగనూరులో బాలిక కుటుంబాన్ని హెూంమంత్రి అనిత సహచర మంత్రులైన రాం ప్రసాద్, ఫరూక్‌లతో కలిసి పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చిన్నారి ఆచూకి కోసం పోలీసులు నిర్విరామంగా శ్రమించిన తీరును హెూం మంత్రి అనిత ప్రశంసించారు. అయినా బాలిక ప్రాణాలతో తిరిగిరాకపోవడం తనను కలచివేసిందన్నారు. అనంతరం మృతురాలి తండ్రితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ లో మాట్లాడి నిందితులను పట్టుకుని శిక్షిస్తామని ఓదార్చారు.

### చావులను రాజకీయాల కోసం వాడుకునే వైసీపీ: అనిత

బాధ, భావోద్వేగాలను పట్టించుకోకుండా చావులను రాజకీయాల కోసం వాడుకునే ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని హెూం మంత్రి అనిత విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో అత్యాచార, హత్యలపై వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఏనాడైనా స్పందించారా అంటూ ఆమె ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ ప్రభుత్వంలో జరిగిన ఘోరమైన నేరాలు చూస్తూ కూడా ఏ ఒక్క రోజు తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వందల సంఘటనలు జరిగినా నిందితులపై చర్యలు తీసుకున్న సందర్భాలు శూన్యమంటూ మండిపడ్డారు. పుంగనూరులో చిన్నారి అదృశ్యమైందన్న సమాచారం రాగానే బాలిక ఆచూకి కోసం 12 తనిఖీ బృందాలు, క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామని హెూం మంత్రి పేర్కొన్నారు. పోలీసులు శక్తివంచన లేకుండా శ్రమించినా చిన్నారి శవమై దొరకడం అత్యంత బాధాకరమన్నారు. బాలిక మృతి చెందిన గంటల వ్యవధిలోనే ముగ్గురు నిందితులను పట్టుకోవడం కూటమి ప్రభుత్వ విధానం, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### జగన్ రాజకీయం చేస్తే ఊరుకోం

వైఎస్సార్సీపీ నేతలు అనవసరంగా విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదంటూ హితవు పలికారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెళితే తమకు ఏ ఇబ్బంది లేదు.



రాజకీయం చేయాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. తమ కూతుర్ని హతమార్చిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నారి తండ్రి కోరారని.. ఈ విషయంలో దోషులెవ రినీ వదల మని కచ్చితంగా కఠినంగా శిక్షపడేలా చూస్తామని తెలిపారు.

ప్రచారం జరుగుతున్నట్లుగా చిన్నారిపై అత్యాచారం జరగలేదని హెూం మంత్రి స్పష్టం చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైనా కొంత మంది కావాలనే విష ప్రచారం చేసి తల్లిదండ్రులను మరింత క్షోభ పెడుతున్నారన్నారు. 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో గంజాయి,డ్రగ్స్ ను అరికట్టేందుకు నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హెూంమంత్రి వెల్లడించారు.

# 22 నుంచి అమరావతి డ్రోన్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి..
సీఎం ఆశయాలకనుగుణంగా ఈ డ్రోన్ సదస్సు నిర్వహణ ఉంటుందన్నారు. 22వ తేదీ మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఈ సదస్సు జరుగుతుందన్నారు.

ఈ సదస్సును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహననాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర పెట్టుబడులు, మౌలికసదుపాయల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి కూడా సదస్సులో పాల్గొంటారన్నారు. డ్రోన్ టెక్నాలజీలో ప్రపంచవ్యాప్తవంగా అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలు, మనకు దైనందిన జీవితంలో, పాలనలో ఎదుర వుతున్న సమస్యల పరిష్కారానికి వాటిని ఎలా ఉపయోగించాలనే దానిపై ఈ సదస్సులో మేథోమదనం జరుగుతుందన్నారు.

ఈ సదస్సు కేవలం సదస్సులాగానే కాకుండా డ్రోన్ అప్లికేషన్స్ కు సంబంధించి ఏం చేయాలనేదానిపై ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. డ్రోన్ ద్వారా ఒక దృశ్యాన్ని చిత్రీకరించినప్పుడు దానికి సంబంధించి అనలిటికల్స్ ఇప్పుడు సరిగ్గా ఎక్కడా చేయడం లేదని దీనికి సంబంధించి ఏం చేయాలి అనే దానిపైన ఒక పరిష్కారం కనుగొనే దిశగా సదస్సు నడుస్తుందన్నారు.

వరదలు వచ్చినప్పుడు అక్కడ ఎంత మేర నీరు ఉంది, నీటి లోపల ఏముంది, జనసమూహం ఉన్న చోట ఎంత మంది జనసమూహం ఉన్నారు, అందులో పురుషులెంతమంది, మహిళలెంతమంది, చిన్నపిల్లలెంతమంది ఉన్నారు లాంటి విశ్లేషణ చేసే సామర్థ్యం ఇంకా అందుబాటులోకి రాలేదన్నారు.

ముంబాయి, మద్రాస్, తిరుపతి ఐఐటీ లాంటి ప్రతిష్మాత్మక సంస్థల భాగస్వామ్యంతో ఇలాంటి సమస్యలపై డ్రోన్ కార్పొరేషన్ అధ్యయనం చేసి ఒక పరిష్కారం తీసుకొచ్చే దిశగా పనిచేస్తోందన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ కు దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతారని తెలిపారు. 400 మంది డ్రోన్స్ రంగంలో అనుభవ మున్న సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు కూడా హాజరవుతా రన్నారు. ఈ సదస్సులో మన రాష్ట్రంలో డ్రోన్స్ రంగంలో ఉత్సుకత చూపే అన్ని విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థల సహకారం కూడా



తీసుకుంటున్నామని తెలిపారు.

### 5 వేల డ్రోన్స్‌తో డ్రోన్ షో

సదస్సులో భాగంగా 22వ తేదీ సాయంత్రం కృష్ణా నది తీరంలో భారీ ఎత్తున డ్రోన్ షో నిర్వహిస్తున్నట్లు సురేష్ కుమార్ వెల్లడించారు. ఇప్పటి వరకు దాదాపు 2500 డ్రోన్లతోనే ఇలాంటి ప్రదర్శన చేశారని, అయితే ఇప్పుడు అంతకు రెట్టింపు స్థాయిలో డ్రోన్ షోను ప్రతిష్మాత్మకంగా రికార్డు స్థాయిలో నిర్వహించబోతు న్నట్లు తెలిపారు.

ఈ షో తిలకించడానికి ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నా మని చెప్పారు. మన రాష్ట్రంలో తొలిసారిగా ఎంతో ప్రతిష్మాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సు విజయవంతం చేయ డానికి అందరూ సహకరించాలని కోరారు.

### హ్యాకథాన్ నమోదు చేసుకోండి

డ్రోన్ సమ్మిట్ సందర్భంగా ఔత్సాహికుల కోసం డ్రోన్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నామని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చని హ్యాకథాన్‌లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఈ నెల 15వ తేదీలోపు ఔత్సాహికులు ఇందులో నమోదు చేసుకోవచ్చని, 20వ తేదీలోపు ఔత్సాహికుల నమోదు చేసిన ప్రతి పాదనలను మదింపు చేసి విజేతలను ఎంపిక చేస్తారని చెప్పారు. ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వతీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి 1 లక్ష నగదు బహుమతి ఇస్తామన్నారు.

ఈ బహుమతులను సదస్సు ప్రారంభోత్సం రోజు ముఖ్యమంత్రి చేతులమీదుగా బహుకరిస్తామన్నారు. ఔత్సాహికులు ఈ వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. %https://amaravatidronesummit.com/

### లోగో ఆవిష్కరణ


అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024కు సంబంధించిన లోగో, డ్రోన్ హ్యాకథాన్‌కు సంబంధించి లోగోలు, సదస్సు ఆహ్వాన పత్రికలను అధికారులు ఈ సమావేశంలో విడుదల చేశారు.

# రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు!

మొదటి పేజీ తరువాయి..
కల్యాణ మండపాలు, అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

బలహీన వర్గాలకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందించాలని ఇందిరమ్మ ప్రభుత్వ నిర్ణయించింది. 20 నుంచి 25 ఎకరాల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తాం.. ఇప్పటివరకు 25 నియోజకవర్గాల నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కావాల్సిన భూమి ఇతర వివరాలు పంపారు. వాటిని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించి నిర్మాణాలు ప్రారం భిస్తున్నాం. మిగిలిన నియోజకవర్గాల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా నిర్మాణాలు ప్రారంభిస్తాం. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి మూడు నెలలుగా కసరత్తు చేసి ఓ రూపానికి తెచ్చింది యావత్ మంత్రి మండలి. చీఫ్ సెక్రటరీ మొదలు వివిధ శాఖల ఉన్న అధికారులకు అభినందనలు. రాష్ట్రంలో ప్రస్తుతం 1023 రెసిడెన్షియల్ పాఠశాలలో ఉండగా ఇందులో 662 పాఠశాలలో అద్దె భవనాల్లోనే కొనసాగు తున్నాయి. ఈ ఒక్క సంవత్సరంలోనే మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలపై ఐదు వేల కోట్లు ఖర్చు చేయబోతుంది. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠ శాలలకు ఒక ఏడాదిలో కేటాయించిన మొత్తం 73 కోట్లు మాత్రమే.

కొన్నేళ్ళుగా ఆయా నియోజకవర్గాల్లో ఉండే ఉష్ణో గ్రతలు, గాలివాటం, వాతావరణ పరిస్థితులను పరి గణలోకి తీసుకొని




ఆధునిక రెసిడెన్షియల్ భవనాలు నిర్మిస్తాం. గ్రీన్ ఎనర్జీని వినియోగించుకోవడంతో పాటు అన్ని వర్గాల వారు కలిసి ఒక చోట ఓ కుటుంబంలా చదువుకునే లా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో భవనాల నిర్మిస్తాం. కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణ కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. విద్యార్థులకు ఏ కొరతలేకుండా చూసే కార్యక్రమంలో భాగంగా థియేటర్ నిర్మించి శాటిలైట్ ద్వారా పిక్చర్స్ సైతం ప్రదర్శించే ఆలోచనలో ఉన్నామన్నారు. పేద వర్గాల వారు వారి బిడ్డలను ఈ పాఠశాలల్లో చేర్పించి విరివిగా ప్రచారం నిర్వహించాలని కోరారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024 ||



## నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉంది

● నటి జెత్వానీ

విజయవాడ,మహానాడు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న జెత్వానీ నటి జెత్వానీ తాజాగా విజయవాడ వచ్చి ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవ స్ఫూర్తి వెల్లి విరుస్తోందని తెలిపారు.


అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించానని వెల్లడించారు. ఎంతగానో సహకరిస్తున్న ఏపీ ప్రభుత్వానికి



కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానని, ఈ ప్రభుత్వంలో తనకు న్యాయం జరుగు తుందన్న నమ్మకం ఉందని జెత్వానీ స్పష్టం చేశారు.

కాగా, ఇటీవలి వరకు ఎంతో భయాందోళనలతో, ముఖానికి మాస్కుతో కనిపించిన కాదంబరి జెత్వానీ... ఇవాళ మాత్రం మాస్కు తీసేసి, ఎంతో ఆత్మ విశ్వాసంతో, నిబ్బరంగా కనిపించారు. మీడియాతో ఎంతో ఉల్లాసంగా మాట్లాడారు.

## హైదరాబాద్‌లో అతి పెద్ద దుర్గా మాత విగ్రహం



హైదరాబాద్,మహానాడు: ఖైరతాబాద్ గణేష్ విగ్రహం మాదిరిగా రాష్ట్రం లోనే అతి పెద్ద దుర్గా మాత విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పారు. కోఠీ లోని సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ఏకంగా 65 అడుగుల ఏకో ఫ్రెండ్లీ దుర్గా మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారు సింహం వాహ నంపై ఆది శక్తి అవతారంలో కనిపిస్తున్నారు. ఖైరతాబాద్ గణపతి లాగే దుర్గా మాత విగ్రహాన్ని కూడా ఉన్న చోటే తయారు చేయించారు.



ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడిన కన్నా లక్ష్మి నారాయణ, పరిశీలకుడు వేములకొండ శ్రీనివాస్.



దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు.

## సనాతన ధర్మ సవ్యసాచి

# పవన్ కళ్యాణ్



- తిరుపతిలో వారాహి సభలో డిక్లరేషన్ వెనుక పవన్ కళ్యాణ్ వ్యూహం ఏమిటి?
- హిందూ ధర్మ పరిరక్షణకు మోదీ తర్వాత పవన్ బ్రాండ్ అంబాసిడర్ అవుతారా?

(పులగం సురేష్)

సనాతన ధర్మానికి సవ్యసాచిగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారనున్నారు. దీనిపై అనుమా నాలు అవసరం లేదు. అవును ఆయన వ్యూహాత్మకంగానే సనాతన ధర్మాన్ని గురించి దాని పరిరక్షణ గురించి పాటుపడుతున్నట్లు బహిరంగంగా ఇకపై తన మార్గం ఇలాగే ఉంటుందని ప్రకటించారు.

అందుకనే తమిళనాడుతో సహా ఇతర రాష్ట్రాల్లోని సనాతన హైందవ ధర్మాన్ని కించపరుస్తూ, లేదా దాన్ని అవమాన పరుస్తూ, జరిగిన సంఘటనలను ఉదహరించి వాటికి కారకులైన ప్రము ఖుల అందరిని ఒక విధంగా కడిగిపారేశారు. ఇకపై ఇలాంటి హిందూ ధర్మాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని సహించనని హెచ్చరికలు జారీ చేస్తూ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించారు.

తిరుపతి వేదికగా పవన్ కళ్యాణ్ ఈ విధమైన ప్రసంగం చేయడాన్ని ఎవరూ ఊహించలేదు. ఈ ప్రసంగం వెనుక బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థల స్క్రిప్ట్ అందించాయని వాదనలు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ ఎటువంటి రాజకీయ కోణాన్ని ధ్రువీకరిస్తున్నారనే జనసేన రాజకీయ భవిష్యత్తు బయటపడింది.

భారతదేశానికి ఇప్పటికే హిందూ దేశంగా గుర్తింపు తీసుకురావడానికి ప్రధానమంత్రి స్థాయిలో.. నరేంద్ర మోడీ తీసు కుంటున్న అనేక చర్యలను, దేశంలో 100 కోట్ల మంది హిందు వులు హర్షిస్తున్నారు. పైకి ఆయనపై అనేక అంశాలపై విమర్శలు చేస్తున్నప్పటికీ అంతర్లీనంగా హిందువులందరికీ నరేంద్ర మోడీ మనోధైర్యాన్ని కలిగిస్తున్నారని ఘంటాపథంగా చెప్పవచ్చు.

కేంద్రంతో సత్సంబంధాలు కలిగి మోడీ బాటలో పయ నించడానికే కేంద్ర స్థాయిలో చక్రం తిప్పడానికే పవన్ కళ్యాణ్ ఇప్పుడు సనాతన ధర్మంపై దాని పరిరక్షణపై తాను ఒక కీలకమైన ప్రతినిధిగా నిరంతరం కొనసాగేలా ప్రకటించుకున్నారనేది రాజకీయ వ్యూహకర్తల ఆలోచన గా ఉంది.

సనాతన ధర్మ పరిరక్షకుడిగా గతంలో ఎవరు చేయని సాహ సాన్ని పవన్ కళ్యాణ్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే తిరుపతి సభలో ఆయన ఇతర రాష్ట్రాలు లోని కొందరిని టార్గెట్ చేసి మాట్లాడారు. తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడైన ఉదయనిది స్టాలిన్, శ్రీరాముడి విగ్రహాన్ని చెప్పులతో ఊరేగించిన గతంలోని సంఘటనను ఉదాహరించి, మరో మంత్రిని ఇలా అనేక మందిని టార్గెట్ చేసిన పవన్ కళ్యాణ్ తొలిసారిగా ఆంగ్లంలోనూ, తరువాత తమిళంలోనూ, అనంతరం తెలుగులోను సనాతన ధర్మంపై సుదీర్ఘమైన ప్రసంగాన్ని కొనసాగించారు. తన భాషలోనే కాదు తన వేషంలోనూ ఆయన సనాతన ధర్మం ఉట్టిపడేలా డ్రెస్ కోడ్ మార్చుకున్నారు.

పవన్‌కళ్యాణ్ ఎవరె-వర్నో టార్గెట్ చేశారు. మత రాజకీయాలు చేస్తున్నారు.. ఇలా ఏవేవో అభిప్రాయాలు వ్యక్తమవుతుండడం కొత్తేమీ కావు. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి, డిప్యూటీ సీఎం అయ్యేవరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఎన్నెన్నో విమర్శలు.. ఏవేవో జుగుప్సాకరమైన వ్యాఖ్యలు.. అన్నిటినీ, ఆయన తట్టుకుని నిలబడ్డారు.

ఓ ముఖ్యమంత్రి సిగ్గూ ఎగ్గూ లేకుండా బహిరంగ సభల్లో,



పవన్ కళ్యాణ వ్యక్తిగత జీవితంపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం చూశాం. పవన్ కళ్యాణ్‌కి ప్రధాన ఆదాయ వనరు అయినా, సినిమాల్ని దెబ్బకొట్టాలని ఏకంగా ఓ ప్రభుత్వమే చూసింది. అప్పుడే, పవన్ కళ్యాణ్ వెనకంజ వేయలేదు.

ఇప్పుడు పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం! అంతకుమించి, ఆయన అసలు సిసలు విజేత.! ఓడినప్పుడు కుంగిపోని పవన్‌కళ్యాణ్, గెలిచాక పొంగిపోతారని ఎలా అను కోగలం.? ఆయనెప్పుడూ ఒకేలా ఉంటారు. కాకపోతే, ఆయన చుట్టూ 'పవర్' అనేది ఎప్పుడూ వైఫైలా వుంటుంది. పవన్ కళ్యాణ్‌కి ఎనర్జీ ఇచ్చేది ఆయన మీద కోట్లాది మందికి వున్న అభిమానం. ఆయన గెలుపు, ఆ అభిమానులకు బోల్డంత పవర్ ఇస్తుంది.

సనాతన ధర్మం గురించి భారత దేశంలో మాట్లాడాలంటే గట్స్ ఉండాలి. ఎందుకంటే, అదో బూతు అన్నట్లుగా మారి పోయింది పరిస్థితి. సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, గుండుతో స్కూలుకి వెళితే, అక్కడా వివక్ష! బొట్టు పెట్టుకుంటే, కళాశాలల్లో వివక్ష.అయ్యప్ప మాల వేసుకుంటే, కార్యాలయాల్లో అవమానాలు. ఇదీ సనాతన ధర్మం పట్ల దేశంలో అనుసరిస్తున్న అణచివేత వైఖరి. అందుకే, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం పవన్ కళ్యాణ్ నినదిస్తున్నారు.

సనాతన ధర్మం అంటే, హిందూ ధర్మాన్ని పరిరక్షించు కోవడం.. అలాగని, అన్యమతాలను ద్వేషించడం సనాతన ధర్మం తాలూకు ఉద్దేశం కానే కాదు. పవన్ కళ్యాణ్ తిరుపతిలో వారాహి సభ ద్వారా, వారాహి డిక్లరేషన్ ప్రకటించారు. అందులో ప్రతి అంశమూ సనాతన ధర్మం చుట్టూనే ప్రస్తావించబడింది. సనాతన ధర్మ పరిరక్షణకు ఇంతకంటే మంచి డిక్లరేషన్, దేశంలో ఇంకెవరూ చూపించలేరు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్, రాజకీయ అంశాల్నీ ప్రస్తావించారు.

సనాతన ధర్మంపై జరిగిన, జరుగుతున్న రాజకీయ దాడిని కూడా పేర్కొన్నారు. మధ్యలో న్యాయ వ్యవస్థ గురించి కూడా ప్రస్తావించారు.

నిజమే కదా, సనాతన ధర్మం గురించి మాట్లాడాలంటే హిందువైతే సరిపోతుంది కదా? న్యాయ వ్యవస్థ ఆ సనాతన ధర్మాన్ని గౌరవించకపోతే, దాన్ని సనాతన ధర్మాన్ని ఆచరించేవారు ప్రశ్నించకపోతే ఎలా?

ప్రసాదం నాణ్యత, పవిత్రతను ఏ న్యాయస్థానం నిర్ధారించ కలుగుతుంది? అన్న ప్రశ్న దేశంలో వందకోట్ల మంది హిందు వులకు కలిగితే, అదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ఒకవేళ ప్రస్తావిస్తే అది తప్పెలా అవుతుంది.? దేశంలో ఒకే ఒక్క నాయకుడు, సనాతన ధర్మం గురించి ధైర్యంగా మాట్లాడుతున్నాడు. అతనే పవన్ కళ్యాణ్.

ఇప్పుడు ఆ పవన్ కళ్యాణ్ మీద, హిందూయేతరులైన కొందరు, ప్రత్యక్షంగానో పరోక్షంగానో దాడికి దిగే అవకాశం లేకపోలేదు. అది ట్వీట్ల ద్వారా కావొచ్చు.. తమ మీడియా సంస్థల ద్వారా కావొచ్చు.. తమ అదుపాజ్ఞల్లో వుండే వ్యవస్థల ద్వారా కావొచ్చు. దేశంలో వంద కోట్ల మంది హిందువులు.. ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షణ కోసం నడుం బిగించిన పవన్ కళ్యాణ్‌కి అండగా నిలవాల్సిన సమయం వచ్చేసింది.

ఔను, సనాతన ధర్మానికి ప్యాన్ ఇండియా బ్రాండ్ అంబా సిడర్ 'పవర్ స్టార్ పవన్ కళ్యాణ్'! మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మద్దతుతో ముఖ్యమంత్రి స్థాయిలో చక్రం తిప్పనున్న కీలకమైన నేత పవన్ కళ్యాణ్.

రామ మందిరం పేరుతో బిజెపి నాయకులు ఎలాగైతే కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకొని చక్రం తిప్పుతున్నారో.. అదేవిధంగా పవన్ కళ్యాణ్ సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్ష కుడుగా మారి, భవిష్యత్తులో అనూహ్యమైన రాజకీయ భవిష్యత్ నిర్దేశకుడుగా మారనున్నారనేది కాదనలేని వాస్తవం.

## ధర్మవరం పోరులో


# టీడీపీదే పైచేయి

- కమిషనర్ మల్లికార్జున బదిలీ
- మంత్రి సొంత నియోజకవర్గానికి బదిలీ చేస్తూ ఉత్తర్వు
- పరిటాల పంతమే నెరవేరింది
- మల్లికార్జునను మార్చాలంటూ ధర్మవరం టీడీపీ నేతల పట్టు
- మంత్రి సత్యకుమార్‌కు షాక్

( మార్తి సుబ్రహ్మణ్యం)



ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజవర్గంలో కొద్దిరోజుల నుంచి మంత్రి సత్యకుమార్-టీడీపీ యువనేత పరిటాల శ్రీరాం మధ్య ..మున్సిపల్ కమిషనర్ బదిలీ కేంద్రంగా జరుగుతున్న పోరాటంలో, చివరకు టీడీపీ నేత పరిటాల శ్రీరాం పంతమే నెగ్గింది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జునను, ప్రొద్దుటూరు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Services – Establishment – Certain Transfers and Postings of Municipal Commissioners - Orders - Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (A) DEPARTMENT

G.O.Rt.No.775 Dated:06.10.2024
Read the following:-

1. G.O.Ms.No.90, Finance (HR.I-Plg & Policy) Department, dated 12.09.2024.
2. G.O.Rt.No.723, MA&UD Department (A), dated 21.09.2024.
3. From the Director of Municipal Administration, AP Letter Roc No. 20024/405/2024/A1, dated 01/10/2024.
4. G.O.Rt.No.233, MA&UD Department(UBS), dated 11.04.2023.
5. G.O.Rt.No.771, MA&UD Department (A), dated 07.11.2023.
6. G.O.Rt.No.486, MA&UD Department (A), dated 10.07.2024.

*****

ORDER:

In the circumstance reported by the Director of Municipal Administration, Andhra Pradesh, Mangalagiri vide letter 3rd read above, Government, after careful examination of the matter, hereby order following transfers and repatriation of certain Municipal Commissioners on administrative grounds with immediate effect:-

1. Sri N.Pramod Kumar, District Project Officer who was transferred from Municipal Commissioner, Jammalamadugu vide G.O. 2nd read above and waiting for posting is now posted as Municipal Commissioner, Dharmavaram, on his own pay, vice Sri V.Mallikarjuna, Municipal Commissioner, Dharmavaram, is transferred.
2. On transfer, Sri V.Mallikarjuna, Municipal Commissioner, Dharmavaram is posted as Municipal Commissioner, Proddatur, on his own pay, vice Sri. G. Raghunatha Reddy, Municipal Commissioner transferred.
3. On transfer, Sri. G. Raghunatha Reddy, Municipal Commissioner is posted as Municipal Commissioner, Bapatla on his own pay Vice Sri. V Nirmal Kumar CCAS Cadre, Ministry of Finance, Government of India who is working on deputation as Municipal Commissioner, Bapatla is repatriated to his parent Department (i.e) CCAS Cadre, Ministry of Finance, Government of India.

(PTO)

::2::

2. The Director of Municipal Administration, Andhra Pradesh, Mangalagiri shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
ANIL KUMAR SINGHAL
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

వైసీపీ జమానాలో టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను, మంత్రి సత్యకుమార్ ధర్మవరం మున్సిపాలిటీకి తీసుకురావ డంతో వివాదం మొదలయింది. నాటి వైసీపీ ప్రభుత్వం చెప్పినట్లు ఆడిన మల్లికార్జునను, కమిష నర్‌గా ఎలా తీసుకువస్తారని ధర్మవరం టీడీపీ నేతలు, పరిటాల శ్రీరామ్‌పై ఒత్తిడి తీసుకువచ్చారు.

దానితో ఆయన మంత్రి సత్యకుమార్‌తో భేటీ అయి, టీడీపీ కార్యకర్తల మనోభావాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎట్టి పరిస్థితిలో మల్లికార్జున రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అటు పట్టణ టీడీపీ నేతలు సైతం మల్లి కార్జున రావడానికి వీల్లేదని, వచ్చినా తాము పనిచేయనీయని హెచ్చరించారు.

అయినా మల్లికార్జున కమిషనర్‌గా రావడం, టీడీపీ శ్రేణుల అహం దెబ్బతినడానికి కారణమయింది. మంత్రి సత్యకుమార్ నిర్వహించిన సమీక్షకు హాజరైన మల్లికార్జునను చూసి, టీడీపీ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆయనను ఎలా తీసుకువచ్చారని నిలదీశారు. దీనిపై తాము అధిష్ఠానంతో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని వారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇవన్నీ మీడియాకెక్కడం ఆసక్తికరంగా మారింది.

"ఎన్నికలప్పుడు వచ్చిన సత్యకుమార్‌కు మల్లికార్జున సంగతి ఏం తెలుసు? మమ్మల్ని వేధించిన అధికారిని సత్యకుమార్ ఎలా తీసుకువస్తారు? పార్టీ జెండా మోసిన వాళ్లకు తెలుస్తాయి కార్యకర్తల కష్టాల"ంటూ సత్యకుమార్‌పై విరుచుకుపడ్డారు. దీనితో దిద్దుబాటుకు దిగిన టీడీపీ నాయకత్వం.. మల్లికార్జునను ధర్మవరం నుంచి, సత్యకుమార్ సొంత నియోజకవర్గమైన ప్రొద్దుటూరుకు బదిలీ చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా పరిణామాలతో మంత్రి సత్య కుమార్‌కు షాక్ తగిలినట్టయింది. దీనిపై మంత్రితో మాట్లాడేందుకు ప్రయ త్నించగా, ఆయన ఫోన్‌కు స్పందించలేదు.

# జగన్ భక్తుడికి పవన్ రక్ష?

మొదటి పేజీ తరువాయి..

చేసిన రెడ్డిగారిని, పవన్ కూడా ఏం చేయడం లేదంటే ఏమనుకోవాలి? ఆయనను రక్షిస్తున్నారనే అనుకుంటారు కదా? అవును. ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది.

ఏపీ సచివాలయ ఉద్యోగ సంఘనేత వెంకట్రామిరెడ్డి తెలుసుకదా? జగనన్న జమానాలో ఆయన వైభోగం అంతా ఇంతా కాదు. తన శాఖలో కంటే, తాడేపల్లి క్యాంపు ఆఫీసే ఆయన కేరాఫ్ అడ్రసుగా ఉండేది. సచివాలయంలో టీడీపీకి సానుభూతిపరులే కాదు. కమ్మ సామాజికవర్గానికి చెందిన అధికారులపై, వేధింపులకు నాయకత్వం వహించేవారన్న ఆరోపణలున్నాయి. వారిని అప్రాధాన్య పోస్టులకు పంపించారన్న విమర్శలున్నాయి. ఫలానా సెక్షన్ ఆఫీసరు టీడీపీ సానుభూతిపరుడనో, ఫలానా జాయింట్ సెక్రటరీ కమ్మ కులానికి చెందినవాడనో ముద్రవేసి, వారిని ఇతర సెక్షన్లకు మార్పించేవారన్న విమర్శలు లేకపోలేదు.

ఎన్నికల ముందు మళ్లీ జగన్ అధికారంలోకి రావడం కోసం, రెడ్డిగారు చేసిన శ్రమదానం అంతా ఇంతా కాదు. స్వయంగా రెడ్డిగారే జిల్లాల పర్యటనలు చేసి, ఉద్యోగ సంఘ సమావేశాలు నిర్వహించి.. వైసీపీని గెలిపించుకోవడం మన ధర్మం అంటూ, జాతినుద్దేశించి ప్రసంగించిన వీడియోలు హల్‌చల్ చేశాయి. దానితో ఎన్నికల సంఘం, రెడ్డిగారిని పక్కనపెట్టమని ఆదేశించింది. అంతవరకూ బాగానే ఉంది.

అక్కడే అసలు కథ మొదలయింది. ఏ అధికారి అయినా సస్పెండ్ చేస్తే.. బోలెడంత ఆవేదన, ఆందోళన ఉంటుంది. కానీ రెడ్డిగారికి అలాంటి చీకూ- చింతా ఇసుమంతయినా లేదు. ఎందుకంటే మరికొద్దిరోజులయితే, సర్కారీ సస్పెన్షన్ దానంతట అదే వీగిపోతుందన్న ధీమా కాబట్టి! అదేమిటని ఆశ్చర్యపో తున్నారా? ఎలాగో మీరే చూడండి.

సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిని ఏప్రిల్ 18న సస్పెండ్ చేసింది. ఆ మేరకు నాటి సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. తర్వాత ప్రభుత్వం ఆయనపై అభియోగాలు నమోదుచేస్తూ జీఓ కూడా ఇచ్చి, వాటికి పదిరోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సరే తానేమీ తప్పు చేయలేదని రెడ్డిగారు, దానికి సమాధానం ఇచ్చారనుకోండి. అక్టోబర్ 17 నాటికి రెడ్డిగారు సస్పెండ్ అయి ఆరునెలలవుతుంది.

అయితే నిబంధనల ప్రకారం సస్పెండ్ చే సిన అధికారిపై విచారణ జరపాలి. దానికి ఒక విచారాణాధికారిని నియమించాలి. సదరు అధికారి ఇచ్చే నివేదిక ప్రకారం, అటు ప్రభుత్వం-ఇటు సస్పెండయిన అధికారి తదుపరి చర్యలు తీసుకుంటారు. అయితే విచిత్రమేమిటంటే.. వెంకట్రామిరెడ్డి సస్పెండయి ఇన్నాళ్లయినా, ఆయనపై విచారణాధికారిని నియమించకపోవడం! పైగా రెడ్డిగారిపై సస్పెన్షన్ ఎత్తేస్తూ ఫైలు తయారుచేయమని, తన కింది స్థాయి అధికారిని పెద్దసారు ఆదేశించారట. ఆ ఫైలు సీఎంఓకు చేరిన వైనం మీడియాకు తెలియడంతో, సదరు కీలక ఐఏఎస్ అధికారి ఇంకా జగన్‌భక్తుడిగానే వ్యవహరిస్తున్నారన్న విమర్శలకు తెరలేచింది.

దానితో సీఎస్, సీఎంఓ అప్రమత్తమయి.. రెడ్డి గారి కేసుపై త్వరగా నిర్ణయం తీసుకోమని ఆదేశాలిచ్చారు. ఎందుకంటే విచారాణాధికారిని నియమిస్తే.. ఆ ప్రక్రియ ఎన్నాళ్లు పట్టినప్పటికీ, దానిపై యాక్షన్ తీసుకునేందుకు ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. అయినా నో యూజ్. ఎందుకంటే సదరు పెద్దాఫీసర్.. సీతయ్యకు అన్నయ్య కాబట్టి!

మరిప్పుడు ఏం జరుగుతుందంటే.. రెండువారాల్లో రెడ్డిగారిపై ఇలాగే వారాలు, వర్జాల పేరుతో మీనమేషాలు వేస్తూ, విచారణాధి కారిని నియమించకపోతే.. సదరు రెడ్డిగారు చక్కగా నిర్దోషిగా బయటకు వచ్చి, ఆయన నిక్షేపంగా ఉద్యోగం చేసుకోవచ్చు. చేసుకుంటారు కూడా! జరగబోయేది అదేనంటున్నారు.

ఎలాగంటే.. ప్రభుత్వం తనను సస్పెండ్ చేసి ఆరునెలలయిన ప్పటికీ, తనపై సర్కారు నుంచి ఎలాంటి చర్యలు లేనందువ ల్ల, తనపై విధించిన సస్పెన్షన్ ఎత్తేసి, నా ఉద్యోగం నాకివ్వాలని కోర్టులో సవాల్ చేయవచ్చు. అప్పుడు కోర్టు కూడా.. రెడ్డిగారి సస్పెన్షన్ ప్రక్రియలో, సర్కారు నిబంధనలు పాటించలేదు కాబట్టి.. ఆయనపై విధించిన సస్పెన్షన్ చెల్లదని తీర్పు ఇవ్వడం సహజం.

ఇప్పుడు కోర్టు వెంకట్రామిరెడ్డికి అనుకూలంగా..ఆ సహజమైన తీర్పు ఇచ్చేలా చూసేందుకు, తెగ కష్టపడుతున్న సదరు పెద్దాఫీసరు తీరు విమర్శల పాలవుతోంది. అంటే విచారణాధి కారిని నియమించకుండా, మరో రెండువారాలు ఇలాగే సాగదీస్తే.. అప్పుడు రెడ్డిగారు కోర్టుకెళ్లి, సర్కారు నిర్ణయంపై అక్షింతలు వేయించి, ఎంచక్కా మళ్లీ ఉద్యోగంలో జాయనయి పోతారు. దానికోసమే ఆ పెద్దాఫీసర్ ఇంత కష్టపడుతున్నట్లు కనిపిస్తోంది. చట్టం తనపని తాను చేసుకుపోవడమంటే ఇదేనేమో?!

గతంలో బాబు సీఎంగా ఉన్నప్పుడు.. సీఎంఓలో ఓ అధికారి కీలక శాఖలలో చక్రం తిప్పేవారు. ఆయన నోటికి అధికారులే కాదు. ఎమ్మెల్యేలు కూడా హడలిపోయేవారు. ఆయన అరుపులు, బయట ఉన్న వాళ్లకు సైతం వినిపించేంత చిన్నవిగా ఉండేవి. సామాజికవర్గ కోణంలో, ఆ అధికారి మళ్లీ సీఎంఓలోకి వస్తారని ప్రచారం జరిగినా ఎందుకో రాలేదు. జగన్ సర్కారు కూడా ఆయనను 'కులం పట్టింపు' లేకుండా, జాగ్రత్తగానే చూసుకుంది. కీలక శాఖనే అప్పగించింది. అది వేరే విషయం. సదరు నోటిదురుసు అధికారి మిత్రుడైన సీనియర్ ఐఏఎస్, ఇప్పుడు సీఎంఓలో ఉన్నారట. ఆయన అండచూసుకునే, వెంకట్రామిరెడ్డికి అభయమిస్తున్న ఈ పెద్దసారు, రెచ్చిపోతున్నారన్నది అధికార వర్గాల్లో జరుగుతున్న చర్చ.

ఇక మరో రెండువారాల్లో.. తనను సస్పెండ్ చేసిన సర్కారును వెక్కిరిస్తూ, తిరిగి విధుల్లోకి చేరబోతున్న రెడ్డిగారు.. తనకు పవన్ రక్ష ఉందని ప్రచారం చేస్తున్నట్లు, సచివాలయవర్గాల కథనం. ప్రభుత్వంలో పవన్ కీలకంగా ఉన్నందున, పవన్ దగ్గర పనిచేసే ఆ పెద్దాఫీసరును గానీ, పెద్దాఫీసరు దన్ను ఉన్న తనను గానీ ఏమీ చేయలేరని రెడ్డిగారు ధీమాతో ఉన్నారట. ఇది సచివాలయ ఉద్యోగులు చెబుతున్న మాట. నిజం నారాయణుడికెరుక.

రౌతును బట్టి గుర్రం. సస్పెన్షన్ ప్రక్రియలో జగన్-బాబు ప్రభుత్వ వేగం- శైలికి చాలా తేడా కనిపిస్తుంది. జగన్ సీఎం అయిన తర్వాత వివిధ ఆరోపణలపై, చంద్రబాబుకు సుదీర్ఘకాలం నుంచీ పీఎస్‌గా కొనసాగిన శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. ఉదయం ఆదేశాలిస్తే.. అది ఐదారుగంటల్లో జీఏడీ, సీఎస్, సీఎం నుంచి కింది సెక్షన్లకు పంచకల్యాణి గుర్రం కూడా ఈర్ష్యపడే వేగంతో కదిలి, సాయంత్రానికి సస్పెన్షన్ ఆర్డరు వచ్చేసింది. తిరిగి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తేసేందుకు, ముచ్చటగా మూడునెలలు పట్టింది. ఐఏఎస్ అధికారుల కమిటీ సిఫార్సు తర్వాతనే ఆయనపై సస్పెన్షన్ ఎత్తేసింది. అదే ఇప్పుడు సస్పెండైన వెంకట్రామిరెడ్డిపై, విచారాణాధికారి నియామకానికి నెలలు పడుతోంది. దీన్నిబట్టి జగనంటే అధికారులకు ఉన్న భయం, చంద్రబాబు అంటే లేదన్న భావనకు కారణమవుతోంది. అది ప్రభుత్వానికి ఏమాత్రం మంచిదికాదన్నది తమ్ముళ్ల ఉవాచ.

కాగా..టీడీపీ సర్కారు హయాంలో జరిగిన ఎన్నికల ముందు.. ఈ పెద్దాఫీసర్ ఇంట్లో దొంగతనం జరిగింది. 'చాలా కష్టపడి సంపాదించుకున్న' 8 కోట్ల రూపాయలు, ఆయన ఇంట్లో పనిమనిషి కొట్టేశారట. అయితే పేరుకు పోయింది లక్షల్లో అని పైకి చెప్పినప్పటికీ.. అనధికారికంగా 8 కోట్ల వరకూ ఆ పనిమనిషి కొల్లగొట్టారన్నది అప్పట్లో జరిగిన ప్రచారం. ఇంకా అధికారవర్గాల్లో వినిపిస్తున్న మరో ఆశ్చర్యమైన ప్రచారం ఏమిటంటే.. పాట్నాలో పెద్దసారుకు మాల్ ఉండేదట. బినామీ పేరుతో నిర్మించిన తన ఇంద్రభవనం చూసేందుకు వెళ్లిన పెద్దసారు అద్దెలు, కరెంటు బిల్లుల వివరాలు అడిగితే.. "ఈ మాల్‌తో మీకేమీ సంబంధం లేదు. ఇదంతా నాదే"నని, సదరు అతనికంటే ఘనుడైన ఆచంట బినామీ మల్లన్న అడ్డం తిరిగారట. ఇది ఐఏఎస్ సర్కిల్స్‌లో అందరికీ తెలిసిన వ్యవహారమేనని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.

అసలు పెద్దసారు పనితనం గురించి అప్పటి సీఎం చంద్రబాబునాయుడుకు కొంతమంది ఫిర్యాదు చేసినా, ఆయన పట్టించుకోలేదట. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ జమానాలో కూడా పెద్దసారు వెలిగిపోయారు. ఎన్నికల సమయంలో సామాజిక పెన్షన్లను సచివాలయ, రెవిన్యూ ఉద్యోగులతోనే ఇప్పించాలని, వాలంటీర్లకు ఆ బాధ్యత ఇవ్వవద్దని కూటమి డిమాండ్ చేసింది. ఈసీకి ఫిర్యాదు కూడా చేసింది.

ఆ సమయంలో ఈ పెద్దసారు, జగన్ కళ్లలో మెరుపుల కోసం చాలా శ్రమపడ్డారు. అంటే ప్రభుత్వ ఉద్యోగులంతా ఎన్నికల ప్రక్రియలో బిజీగా ఉన్నారని, కేవలం వాలంటీర్లే ఖాళీగా ఉన్నారని కలెక్టర్లతో నివేదికలిప్పించారు. అంటే వాలంటీర్ల ద్వారానే పెన్షన్లు ఇప్పించాలన్న జగన్ సంకల్పానికి, పెద్దసారు ఊతమిచ్చారన్న మాట. ఆ సమయంలో పెన్షన్ల కోసం ఎండలో క్యూలో నిల్చున్న 14మంది వృద్ధులు మృతి చెందారు.

అప్పుడు వైసీపీ నేతలు.. వృద్ధుల చావుకు టీడీపీనే కారణమని, వారి ఉసురు తగులుతుందని శాపనార్థనాలు పెట్టిన విషయం తెలిసిందే. వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇప్పించి, వైసీపీని మళ్లీ గెలి పించాలని 'శ్రమ'తోడ్చిన పెద్దసారుకు.. మళ్లీ కీలకమైన శాఖలో ఎలా పోస్టింగ్ ఇచ్చారో పాపం తమ్ముళ్లకు ఇప్పటికీ అంతుపట్టడం లేదట.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024 ||

అభివృద్ధే లక్ష్యంగా, సేవే మార్గంగా ఎటువంటి స్వార్థం లేకుండా పనిచేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో పలువురు చేరారు. ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో స్థానిక శారదా కాలనీ 50 వ వార్డుకు చెందిన జోగి వెంకట నారాయణ యాదవ్, బి.నరసింహారావు, బి.నాగుల్ బాజీ, కిషోర్ కుమార్, శివనగరాజు, సాంబయ్య, జమ్ముల వెంకటేశ్వర రావు యాదవ్, భవాని శంకర్,




కె.కోటి, కె.మున్న, అంజి, నాగేశ్వర రావు చేరారు.

# నవంబర్‌లో టూరిజం పాలసీ

- నవంబర్ లో విడుదలకి సన్నాహాలు
- ఏప్రిల్ 2025 నుండి అమల్లోకి రానున్న పర్యాటక హిత పాలసీ
- జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం
- పర్యాటక అభివృద్ధి కోసం త్వరలో పెట్టుబడిదారులతో కాన్ క్లేవ్
- ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ రెండు రోజుల విశాఖ పర్యటన

**విశాఖపట్నం,మహానాడు:**

రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా నవంబర్ లో టూరిజం పాలసీ విడుదల చేస్తామని, ఏప్రిల్ 2025 నుండి పాలసీ అమల్లోకి రానుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఆదివారం సాయంత్రం విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి టూరిజం పాలసీకి సంబంధించి పలు అంశాలు వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హోల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రత్యేక సహకారం అందించేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముందుకు వచ్చారని తెలిపారు. సెప్టెంబర్ 2న బెంగుళూరులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వైజాగ్ లో జరగాల్సిన సమావేశం భారీ వర్షాలు, వరదల వల్ల బెంగుళూరులో జరిగిందని పేర్కొన్నారు.

ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని తాను వెల్లడించానని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్ ద్వారా టెంపుల్ టూరిజాన్ని, స్వదేశీ దర్శన్ ద్వారా ఎకో, అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేయనున్నామని వెల్లడించారు.

టెంపుల్ టూరిజంలో భాగంగా నంద్యాల జిల్లా శ్రీశైలం, బాపట్ల జిల్లా సూర్యలంక, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతూ అఖండ గోదావరి, నంద్యాల జిల్లా సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఐకానిక్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వదేశీ దర్శన్ లో భాగంగా విశాఖ సమీపంలోని లంబసింగి, బొర్రా గుహలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించనున్నామన్నారు.

పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో హాస్పిటాలిటీ, హోటల్ యాజమాన్యాల కోరిక మేరకు రాత్రి వేళలో 11, 12 గంటల వరకు హోటళ్ల కార్యకలాపాలు నిర్వహించుకునేలా ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపిందన్నారు.

టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ సర్క్యూట్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేలా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఈ క్రమంలో తిరుపతి, శ్రీశైలం, బాపట్ల, గోదావరి జిల్లాల్లో, వైజాగ్ తీరంలో సర్క్యూట్ లు ఏర్పాటు



చేయాలని భావిస్తున్నామన్నారు. తద్వారా ఆదాయం పెంపుకు కృషి చేస్తామన్నారు.

టూరిజం పాలసీ ద్వారా పర్యాటక ప్రాంతాల్లో సరైన సదుపాయాల కల్పన, ముందుకు వచ్చే పెట్టుబడి దారులకు రాయితీలు, వారిని ఆకర్షించేలా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అంతేగాక ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ ద్వారా పర్యాటకం అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు.

ఇప్పటికే పీపీపీ విధానంలో భోగాపురం సమీపంలోని అన్నవరంలో ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా తిరుపతి, రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంక తదితర 5 ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హోటళ్ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

రూ.500 కోట్లతో ఏపీలోని అమరావతిలో మెగా ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రెండు రోజుల విశాఖ పర్యటనలో ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ టోర్నమెంట్ కు హాజరయ్యానని, ప్రైజ్ ల ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు వారికి గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు దాదాపు 8 ఎకరాల స్థలం కేటాయించారన్న విషయం గుర్తుచేశారు.

ఏపీలోనే కాదు దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ గోల్ఫ్ కోర్స్ గా తీర్చిదిద్దుతామని తెలిపామన్నారు. గోల్ఫ్ ను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చెందించాలన్నది తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో పేర్కొన్నారని గుర్తుచేశారు.

అమరావతిలో కూడా గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. గోల్ఫ్ కోర్సుల విషయంలో ఇండియాలో 5వ స్థానంలో ఉన్నామని తెలిపారు. అదే విధంగా రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ పొడవునా పర్యాటక ప్రాజెక్టులు నెలకొల్పేందుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. త్వరలోనే కాన్ క్లేవ్ ఏర్పాటు చేసి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తామన్నారు.

# రుణమాఫీపై మీవన్నీ అబద్ధాలే!

- రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతో పాటు యావత్ దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ఎండగడుతూ మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,మహానాడు:**

రుణమాఫీపై మీవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో స్పష్టం చేశారు. అందుకు తన వద్ద ఉన్న గణాంకాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.

గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి,

పంట రుణానికి సంబంధించి తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా మాట్లాడటం, విధానాలను అనుసరించడం దురదృష్టకరం.ఇప్పుడు ఇదే మోస పూరిత వైఖరిని దేశవ్యాప్తంగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారు.దేశ ప్రజల దృష్టికి కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాను.

1) కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9, 2023న పంట రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. రాహుల్ గాంధీ గారు తెలంగాణ రైతులకు ప్రభుత్వం ఏర్పాటు కాగానే 09-12-2023న పంట రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

2) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దాని గడువును పొడిగించింది. తెలంగాణ రైతుల నమ్మకం పొందడానికి ముఖ్యమంత్రి దైవసాక్షిగా 15-08-2024 నాటికి పంట రుణమాఫీ పూర్తి చేస్తానని మరోసారి హామీ ఇచ్చారు.

3) ముఖ్యమంత్రి రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేశామని చేసిన ప్రకటన పూర్తి అవాస్తవం. 25-09-2024న నేను దాఖలు చేసిన ఆర్టీఐ ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అందించిన సమాచారం ఆధారంగా స్పష్టంగా తెలుస్తోంది.

రూ.ఒక లక్షలోపు రుణం ఉన్న రైతుల సంఖ్య



5,74,137 కాగా, 2,99,445 మంది రైతుల రుణం మాత్రమే మాఫీ అయింది.

రూ. 1 లక్ష నుండి 1.5 లక్షల మధ్య రుణం ఉన్న రైతులసంఖ్య 2,62,341 కాగా, ఇప్పటివరకు 1,30,915 మంది రైతుల రుణం మాత్రమే మాఫీ అయింది.

రూ. 1.5 లక్షల నుండి 2 లక్షల మధ్య రుణం ఉన్న రైతుల సంఖ్య 1,65,607 కాగా, ఇప్పటివరకు 65,231 మంది రైతుల రుణం మాత్రమే మాఫీ అయింది.

ఎస్‌బిఐ నుండి అందిన ఈ డేటా ప్రకారం, సుమారు 5.5 లక్షల రైతులు, అంటే సుమారు 50% రైతుల రుణం మాఫీ కాలేదు.

ఇతర బ్యాంకులకూ దాదాపు ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉంది.

4) రూ.2 లక్షలకు పై నున్న రుణాలను రైతులు చెల్లించిన తరువాత మాఫీ చేస్తామని ప్రకటించారు. చాలామంది రైతులపై మొత్తాన్ని చెల్లించారు. అయినప్పటికీ ఎస్‌బిఐ నివేదిక ప్రకారం రుణమాఫీ జరగలేదు. దురదృష్టవశాత్తూ, చాలామంది రైతులు ముఖ్యమంత్రి మాటలను నమ్మి వారి పంట రుణం మాఫీకి అర్హులు కావడానికి ప్రైవేట్ రుణాలను అధిక వడ్డీకి తీసుకున్నారు.

5) పంట రుణమాఫీకి 31 విభిన్న షరతులను పెట్టి చాలా మంది రైతులను అర్హతను కోల్పోయేలా చేశారు.

6) మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు 6 ఏళ్లుగా రూ. 72,000 కోట్లు రైతులకు "రైతు బంధు" ద్వారా అందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి దసరా ఇది. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించిన పంట పెట్టుబడి సాయం ఇప్పటికీ అందించలేదు.

రుణమాఫీ చేసినట్లు దేశం మొత్తం తప్పుడు ప్రచారం చేసే ముందు, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

జత పరిచినవి.

1) ఎస్‌బిఐ నుండి వచ్చిన ఆర్టీఐ సమాధానం

2) రూ.2 లక్షలకు మించిన రుణాన్ని చెల్లించిన రైతుల బ్యాంకు కౌంటర్‌ఫోయిల్స్.

# 9న సీఎం రేవంత్ రెడ్డిచే ఉపాధ్యాయ నియామక పత్రాలు

- పదివేలకు పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ
- ఉపాధ్యాయ అభ్యర్థులను హైదరాబాదుకు చేరవేయడానికి ప్రత్యేక బస్సులు
- సి ఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్,మహానాడు:**

ఈనెల 9 తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయఅభ్యర్థులకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.

9వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నేడు సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా సి ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ.. దాదాపు పదివేలకు పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీ చేస్తున్నట్టు తెలిపారు.

ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల కు సంబంధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని. రేపు, సోమవారం, సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీన



ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరినీ మధ్యాహ్నం రెండు గంటల లోపే ఎల్. బి. స్టేడియానికి చేరేలా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను హైదరాబాదుకు చేరవేయడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బస్సులో ఒక పోలీస్ కానిస్టేబుల్, సమన్వయ అధికారిని నియమించాలని సూచించారు. జిల్లా నుండి వచ్చే బస్సులను వేదిక కు సమీపంలోనే తగు పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులను స్టేడియం సమీపంలోనే దించే విధంగా చర్యలు చేపట్టాలని నగర పోలీస్ కమిషనర్ కు సూచించారు.

నగరంలో వర్షం వచ్చే అవకాశం ఉన్నందున రేయిన్ ప్రూఫ్ షామియానా ను వేయాలని అన్నారు. ఈ ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. స్టేడియంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అంద చేసేందుకు గాను జిల్లాల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# విశాఖ ఉక్కు త్యాగాలు మరచిపోవద్దు

- పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం కార్మికులు, ఉద్యోగులు, వారి సంఘాల్లో ఉండాలి
- ఉద్యోగులు, కార్మికులు, భూ నిర్వాసితులు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాల నాయకులు

**విజయవాడ,మహానాడు:**

'32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు, 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పడిన పరిశ్రమను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్ లో పని చేసే ప్రతి ఒక్కరితోపాటు కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ఈ పరిశ్రమను కాపాడుకొనేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియచేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆదివారం సాయంత్రం విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాలు, ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా కాపాడాలని ఆ ప్రతినిధులు కోరారు. 12,500 మంది ఉద్యోగులు, 14 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, వారికి కొద్ది నెలలుగా పలు అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు. తమ ఆవేదనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే...

పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ 'పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ బతకాలని కోరుకొనేవాడిని. అలాగే సహకార విధానంలో ఉన్నవి నిలబడాలని ఆకాంక్షిస్తాను. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్ళి మాట్లాడాము. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాని కలిసి ఎన్ని త్యాగాలు, పోరాటాలతో ఈ పరిశ్రమ ఏర్పాటైందో తెలిపాము.

విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర సభ నిర్వహించి ఉద్యోగ, కార్మిక సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి అఖిల పక్షంతో కేంద్రం దగ్గరకు వెళ్ళి విజ్ఞాపన ఇద్దాము అని చెబితే ఎవరూ ముందుకు రాలేదు. ఆ రోజే అందరూ కలసి వచ్చి ఉంటే ఇప్పుడు ఇంత ఆందోళన చెందాల్సి ఉండేది కాదు.

ప్రస్తుతం మీ ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తాము. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక, ఉద్యోగ సంఘాల తరఫున మీరు చేసే ప్రతిపాదనలు వివరించాలి. అదే విధంగా మన వైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి' అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసే వివరాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రయివేటీకరణ కాకుండా ఎలా కాపాడింది వివరించారు.

## స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామన్నారా?

ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కళ్యాణ్ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతూ 'నాటి ముఖ్య మంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా?' అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఐ.ఎన్.టి.యూ.సి., బి.ఎం.ఎస్., సి.ఐ.టి.యు.సి., ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, టి.ఎన్.టి.యూ.సి., డి.ఎస్.యు, యూ.ఎస్.ఈ, వి.ఎం.ఎస్.యూనియన్, యూత్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు, జనసేన పార్టీ పి.ఏ.సి. సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, భీమిలి పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవద్దు!

- మోక్షగుండంను ఆదర్శంగా తీసుకోండి.. కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదు
- గత ముఖ్యమంత్రి.. నేనే ఛీఫ్ ఇంజనీర్ అనుకుంటూ ప్రాజెక్టులు కడితే మూడేండ్లకే కూలిపోయింది
- క్వాలిటీతో ప్రజాధనానికి కాపలాగా ఉండేవారే అసలైన ఇంజనీర్లు
- ఐదు మండలాలకో ఇంజనీరు కూడా లేరు
- నూతనంగా ఎంపికైన ఇంజనీర్లకు, శిల్పకళా వేదికలో.. ప్రభుత్వం ఆర్డర్ కాపీలు అందించిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

మాది ప్రజా ప్రభుత్వం, అందరికీ అందుబాటులో ఉంటుంది. నిరుద్యోగుల, యువతపట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాం. 2022 లో నోటిఫికేషన్ వేస్తే.. గత ప్రభుత్వం పట్టించుకోకపోతే, మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్క సమస్యను పరిష్కరించి మీకు ఆర్డర్స్ అందిస్తున్నాం.

మేనిఫెస్టోలో చెప్పినట్టు ఉద్యోగాలు నింపుతాం. అంతేకాదు, యువతను స్కిల్డ్ ఫోర్స్ గా మార్చి వారికి మెరుగైన భవిష్యత్తును అందిస్తాం. అందుకే ముఖ్యమంత్రి.. ఆనంద్ మహీంద్రవంటి ఒక గొప్పవ్యక్తిని ఛైర్మన్ గా పెట్టి, స్కిల్ యూనివర్సిటీకి రూపకల్పన చేశారు. ఇంత మంచి ఆలోచన గత ప్రభుత్వానికి ఎందుకు రాలేదు?

మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి గొప్ప ప్రజల ఇంజనీర్లు పుట్టిన దేశంలో.. సైట్లో ఉండి దేశాన్ని, రాష్ట్రాన్ని నిర్మించాల్సిన ఇంజనీర్లు తప్పులు చేసి, విచారణ కమీషన్ల ముందు హాజరు కావడం బాధాకరం. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఇంజనీర్లు అబాసుపాలయ్యారు. స్వయంగా గత ముఖ్యమంత్రి.. నేనే చీఫ్ ఇంజనీర్ అనుకుంటూ ప్రాజెక్టులు కడితే మూడేండ్లకే కూలిపోయింది.

70 యేండ్ల క్రింద మేం కట్టిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కుచెదరలేదు, చిన్న గీతకూడ పడంలేదు. ఆ రోజుల్లో సరైన టెక్నాలజీ లేదు, సరిపడ ఇంజనీర్లు లేరు, సరిపడ క్రేన్లు లేవు, వెహికిల్స్ లేవు పెద్ద పెద్ద బండరాళ్లను కూలీలే లేపి పెట్టిన రోజుల్లో కట్టిన ప్రాజెక్టు చక్కగా ఉందంటే మీరంతా అర్థం చేసుకోవచ్చు.

ఇంజనీర్లంటే రోడ్లేసి, కాలువలు తవ్వి, బిల్డింగ్ లు కట్టేవారు కాదు. క్వాలిటీతో ప్రజాధనానికి కాపలాగా ఉండేవారే అసలైన ఇంజనీర్లు. మీరంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోండి.. కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదు.

కాళేశ్వరం కట్టకముందు అంతానాదే అన్న మాజీ



ముఖ్యమంత్రి, ప్రాజెక్టు కూలిపోయినంత విద్రోహ చర్య అన్నారు. విద్రోహచర్య అయితే పైకిపోవాలి కానీ.. కిందకు ఎలా పోయింది? ఆయన మోసం బయటపడే సరికి ప్రజల్ని మోసగించేందుకు నానా ప్రయత్నాలు చేసిండు. అనవసరంగా తెలంగాణ ప్రజలపై లక్షన్నర కోట్ల భారం వేసిండు.

ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేండ్లలో పదిసార్లు కూడా సెక్రటేరియేట్‌కు రాలేదు. కానీ మన ముఖ్యమంత్రి ప్రతీరోజు సెక్రటేరియేట్‌కు వస్తున్నడు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నరు.

మీరంతా.. ఆనాటి మాటల ప్రభుత్వానికి, ఇప్పుడు పనిచేసే మా ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించాలని నా వినతి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి, మీరు ఉద్యోగాలు వచ్చినయి. లేదంటే ఐదేండ్లు అయిన ఉద్యోగాలు రాకపోయేవి.

రేపు పొద్దున ప్రతిపక్ష నాయకులు మేము ఉద్యోగాలు వేస్తే.. మీరచ్చి ఆర్డర్ కాపీలు ఇచ్చారని ట్విట్లు పెడతారు. చిన్న చిన్న సమస్యల్ని పరిష్కరించి రెండేండ్ల నుంచి ఆర్డర్ కాపీలు మీరెందుకు ఇవ్వలేదని వారిని మీరంతా ప్రశ్నించాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో ఐదు మండలాలకో ఇంజనీరు కూడా లేరు. ఇవ్వాల 156 మంది ఇంజనీర్ల నా శాఖకు వచ్చింర్రు.. మీరందరికి 8 రోజులుగా ట్రైనింగ్ ఇచ్చినం. ఇవ్వాల ముఖ్యమంత్రి చేతులమీదుగా ఆర్డర్ కాపీలను ఇస్తున్నాం.

ఇంజనీర్లు ఎస్‌ఈలు, ఈఈలు, డీఈలు కంటే మీ మీదే పెద్ద బాధ్యత ఉంది. మీరంతా కాంట్రాక్టర్, సూపర్ వైజర్ మీద బాధ్యత వదిలివేయకుండా, పనులు నాణ్యంగా జరుగుతున్నయా లేదా అని క్రాస్ చెక్ చేసుకోవాలి.

దేశాన్ని నడిపించేది ఇంజనీర్లే. ఇంజనీర్లు విమానాలు తయారు చేస్తారు. నడిపిస్తారు. రైళ్లు తయారు చేస్తారు. నడిపిస్తారు. రోడ్లేస్తరు. బ్రిడ్జీలు కడతారు. ప్రాజెక్టులు కడతారు. కాలువలు తవ్వుతరు. ప్రతీచోట ఇంజనీరు ఉంటరు.ఇంజనీర్లు దేశానికి వెన్నముకలు. ఇంజనీర్లు లేని సమాజాన్ని ఊహించుకోలేం.

హైదరాబాద్ కు వరదలు వచ్చినప్పుడు నిజాం నవాబు.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అనే ఇంజనీర్ ను పిలిపిస్తే ఆనాడు హైదరబాద్ కు ప్రమాదంగా మారిన మూసీ ఉపనది ఈసాకి అడ్డంగా గండిపేట వంటి రిజర్వాయర్ ను కట్టి హైదరాబాద్ ను రక్షించిండు.

వికారాబాద్ లో పుట్టి దామెరచర్లలో కృష్ణానదిలో కలిసే ఒరిజినల్ నది మన మూసీ నది. అది మురికికూపంగా మారింది. దీంతో ప్రజలు క్యాన్సర్, లంగ్, వాటర్ బూన్ డిసీజెస్ తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

నేను ఎంపీగా ఉన్నప్పుడు సబర్మతి నది చూసొచ్చిన. సబర్మతి నీళ్లు తియ్యగా ఉన్నయి. అక్కడ మోడీ సబర్మతి, నమామి గంగా అని అన్ని నదుల్ని క్లీన్ చేసుకుంటుంటే.. ఇక్కడి బీజేపీ నాయకులు మూసీని ముట్టుకుంటే ఊరుకునేది లేదని స్టేట్మెంట్లిస్తున్నరు.

మీరంతా ఇంజనీర్లుగా ఒకసారి ఆలోచించండి. ప్రభుత్వం కోటిమంది ప్రజల ప్రాణాలు కాపాడాలని కృతనిశ్చయంతో పనిచేస్తుంది. ఇందాక ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జపాన్ పర్యటనలో వీడియోలను చూపించారు. అక్కడ సిటీలో నుంచి క్లీన్ రివర్స్ పారుతున్నయి. అది చూసినప్పుడు మన మూసి ఎందుకు అలా కాకుడదని నేను అడుగుతున్నాను.

ముఖ్యమంత్రి మూసీ శుద్ధీకరణ కోసం త్రికరణశుద్ధితో కృషిచేస్తున్నారు. మీరంతా యంగ్ ఇంజనీర్లు. ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నారు. మీరు మేము అందదరం కలిసి ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో పాలుపంచుకొని హైదరాబాద్ ను, మన తెలంగాణను ప్రపంచపటంలో నిలబడదాం. ఉద్యోగాన్ని జీతం ఇచ్చేదిగా కాకుండా.. ఒక బాధ్యతగా నిర్వర్తించాలని కోరుకుంటున్నాను.

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 07, అక్టోబర్ 2024||

## ఎస్‌బీఐలో త్వరలో 10 వేల ఉద్యోగాలు

- త్వరలోనే నోటిఫికేషన్
- కొత్తగా 600 ఎస్బీఐ బ్రాంచ్‌లను ఏర్పాటు చేస్తామన్న ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

ముంబై,మహానాడు: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ స్థాయిలో నియామకాలకు సిద్ధమవుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 10 వేల మందిని కొత్తగా నియమించు కోనున్నట్లు వెల్లడించింది. దానికోసం త్వరలో నోటిఫికేషన్ కూడా జారీ చేయనుంది.

ఈ ఏడాది మార్చి నాటికి దేశంలో 22,542 ఎస్‌బీఐ బ్రాంచులు ఉన్నాయని, సాధారణ బ్యాంకింగ్ అవసరాలను తీర్చడంతో పాటు సాంకేతికంగా మరింత బలోపేతమం అయ్యేందుకు మరో 600 ఎస్‌బీఐ బ్రాంచులను కొత్తగా ఏర్పాటు చేపట్టనున్నట్లు సంస్థ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు.




## ఉచిత ఇసుక.. లారీలోడ్ రూ.54 వేలు!

- నెలలోనే 45 లక్షల టన్నుల ఇసుక మేసేశారు
- ఉచితం పేరుతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి
- ఇసుక బుక్ చేద్దామంటే వెబ్‌సైట్ పగలు పని చేయదు
- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ధ్వజం

తాడేపల్లి,మహానాడు: ఉచిత ఇసుక పేరుతో మోసపు ప్రకటన చేసిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక గతం కన్నా నాలుగు రెట్లు అధిక ధరలకు కూటమి నాయకులతో అమ్మించి వారి జేబులు నింపుతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు ఆక్షేపించారు.

ఇసుక బుక్ చేద్దామంటే వెబ్‌సైట్లు అర్ధరాత్రి తప్ప పగలు పని చేయవని, రోజు రోజుకీ ఇసుక ధర పెరుగుతోందని ఆయన వెల్లడించారు. పేరుకే ఉచిత ఇసుక. కానీ లారీ లోడ్ అరకులో ఏకంగా రూ.54 వేలు ఉందని తెలిపారు.

ఉచిత ఇసుక పాలసీ కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడిందన్న ఆయన, ఇసుక అమ్మకాల ద్వారా గత ప్రభుత్వంలో ఏటా రూ.765 కోట్ల చొప్పున ఐదేళ్లలో సుమారు రూ.3825 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. వర్షాకాలంలో సరఫరా కోసం గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ముందు జాగ్రత్తగా ఈ ఏడాది జూన్ నాటికి, రాష్ట్రంలోని అన్ని స్టాక్ పాయింట్లలో 85 లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉంచితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి, నెల రోజుల్లోనే 45 లక్షల టన్నులు ఇసుక మాయం చేశారని మాజీ ఎమ్మెల్యే చెప్పారు.

ఇప్పుడు స్టాక్ పాయింట్లన్నీ ఖాళీ కాగా, ఇసుక సరఫరా లేక దాదాపు 36 రకాల వృత్తులవారు, 45



లక్షల భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు. ఉచిత ఇసుక విధానం ఏ మాత్రం సక్రమంగా లేదన్న మాజీ ఎమ్మెల్యే.. గతంలో టన్ను ఇసుక ధర రూ.475 కాగా, ఇప్పుడు రూ.3 వేలకు మించి అమ్ముతున్నారని గుర్తు చేశారు. అలాగే ట్రాక్టర్ ఇసుక గతంలో రూ.3 వేలు కాగా, ఇప్పుడు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు.. ఇక 18 టన్నుల ఇసుక ఏకంగా రూ.30 వేల నుంచి రూ.63 వేల వరకు కొనాల్సిన దుస్థితి నెలకొందని ఆక్షేపించారు.

కూటమి ప్రభుత్వ ఇసుక పాలసీని ప్రశ్నిస్తూ, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై దొంగ కేసులు బనాయించి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బంజారా జాతి మోదీకి రుణపడి ఉంటుంది

- బంజారా జాతి భారతీయ జనతా పార్టీని ఆదరించాలి
- 12 కోట్ల మంది మాట్లాడే బంజారా భాషని 8th షెడ్యూల్డ్ లో చేర్చాలని డిమాండ్
- బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్



హైదరాబాద్,మహానాడు: 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంతవరకు ఏ ప్రధానమంత్రి బంజారాల గురించి మాట్లాడలేదు. వేల సంవత్సరాలుగా పునాది రాళ్ళు గా దాగి ఉన్న బంజారాల ఇతిహాసాన్ని మహారాష్ట్ర, వాశిం జిల్లా, మానోర తాలుక, పౌరదేవి గ్రామం లో సంత్ సేవాలాల్, దండి మేరామా (పౌరాదేవి) పేరు మీద రూ.900 కోట్ల రూపాయల వ్యయం తో సంగారా భవన్ ను నిర్మించారు.

బంజారాల సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోని తీసుకురావాలని బంజారా మ్యూజియం ను ప్రారంభించిన దేశ ప్రధాని మోడీ కి దేశ విదేశాలలోని ఒకే వేష, భాష కలిగిన బంజారాల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశ్యంతోనే ఈ భవనాన్ని ప్రారంభిస్తున్నానని మోదీ చెప్పారు. తెలంగాణలో 10శాతం గిరిజనులలో 6 నుండి 7శాతం మంది బంజరాలు ఒకే భాష మాట్లాడేవారున్నారు.

బంజారా అనేది ఒక మూలం. సంచార జీవనంలో గూడు చెదిరిన పక్షుల స్థిర నివాసాలు లేకుండా, పశువులలో సకల దేవతలు కొలువై ఉంటారని నమ్మి వాటి సహకారంతో తమదైన ప్రత్యేక రవాణా వ్యవస్థ' నీ ఏర్పరచుకున్నారు. బ్రతుకుతెరువు కొరకు వారు ఎంచుకున్న వృత్తుల ఆధారంగా ఆధారంగా, రాష్ట్రాలు ప్రాంతాల వారీగా వివిధ పేర్లు వచ్చాయి. ఆ పేర్లను బంజారా పేరుకి ముందు చేర్చారు. ఉదా. బాజీ ఘర్, ధన్ కుడి, లమన్, లంబాడా, సుగాలీ, బంజారాగా ఉన్నారు. బంజారాల చరిత్ర, భాష కేవలం బంజారాలకు మాత్రమే అర్థం అవుతుంది. దేశఅభివృద్ధి కొరకు బంజారాలు ఎంత కష్టపడ్డారో తెలుసని మోదీ కొనియాడారు. బంజారా జాతి మోదీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటుంది. రానున్న రోజుల్లో బంజారా జాతి భారతీయ జనతా పార్టీని ఆదరించాలి. బంజారాల చరిత్రను బయటికి తీసుకురావ డానికి ప్రయత్నం మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలవబడుతున్న బంజారాలు రాజ్యాంగ ఫలాలకు దూరమవుతున్నారు. యూపీఏ ప్రభుత్వం బంజారాలను రాజ్యాంగంలో చేర్చ కుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించింది.

మైథిలి, కొంకిని, కోడ భాష మాట్లాడే కోటి మందిని 8thషెడ్యూల్డ్‌లో చేర్చారు. 12 కోట్ల మంది మాట్లాడే బంజారా భాషని 8th షెడ్యూల్డ్‌లో చేర్చాలని ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నాం. బంజారా ప్రజల కోసం రాష్ట్రంలో ఒక్క మంత్రిని కూడా రేవంత్ రెడ్డి నియమించలేదు.

దేశ ప్రధాని మోదీ బంజారాల ఆత్మగౌరవాన్ని నిలబెడుతుంటే....రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాల ఆత్మ గౌరవం కోసం సేవాలాల్ మహరాజ్ ల విగ్రహాలను కూడా పెట్టడం లేదు. రాష్ట్రంలో బంజారాల తరపున మోదీ గారికి సహకరిస్తాం. బీజేపీ సభ్యత్వాలను నమోదు చేస్తాం.

బంజారా అనే పదం గొడుగు. బంజారా జాతిని మొత్తాన్ని ఒకే దగ్గర చేర్చాలని మోదీ ని కోరుతున్నాం. అంతరించే దశలో ఉన్న బంజారా ఇతిహాసాన్ని మోదీ గారు చరిత్రగా మార్చారు. రాష్ట్రంలో 50లక్షల బంజారా గిరిజనులు ఉన్నారు. మనల్ని కాపాడే నాయకులను మనం ఆదరించకపోతే, మన బతుకులు ఇంకా బజారు పాలవు తాయని బంజారా ప్రజలను హెచ్చరిస్తున్నా. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, బిజెపి ఎస్‌టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బాబి నాయక్, బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా.కళ్యాణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

- మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,మహానాడు: సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రత ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన 50 మంది మత్స్యకారులకు ఆదివారం సాయంత్రం నగరంలోని మంత్రి నివాసం వద్ద ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల భద్రత కోసం కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన ట్రాన్స్పాండర్లను మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు కలిగిన యజమానులకు అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన అందరికీ ఈ పరికరాలను అందిస్తామన్నారు. ఈ పరికరం బోట్లకు అమర్చడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో బోటు ఆగిపోయిన లేదా తప్పిపోయినా బోట్లను గుర్తించడానికి ఈ పరికరం ఎంతో ఉపయోగపడుతుందని, బోటు యజమానులతో సమాచారం ఇచ్చిపుచ్చుకోవటానికి సహాయపడుతుందన్నారు.

అంతేకాకుండా ఈ పరికరం సముద్రంలోని మత్స్య సంపద లభ్యతను గుర్తించేందుకు సైతం సహాయపడుతుందన్నారు.

మత్స్యకారుల ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని శాటిలైట్ విధానములో పని చేసే దాదాపు రూ.37 వేల విలువైన ట్రాన్స్పాండర్ పరికరం 60 శాతం కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిపి లబ్ధిదారులకు పూర్తి సబ్సిడీతో ఉచితంగా అందిస్తుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు వలలుగాని, బోట్లు గాని ఎలాంటి సహాయం అందించలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. దేశానికి అత్యధిక విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్స్యశాఖ




ద్వారానే అని, దాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

మత్స్యకారులు జీవనోపాధికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా త్వరలో మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందిస్తామని, 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పింఛన్లు అందిస్తామన్నారు.

## డిక్లరేషన్ ఇచ్చేందుకు జగన్‌కు బాధేమిటి?

- అది క్రైస్తవులైన బ్రిటిషర్లు ప్రవేశపెట్టిన విధానమే
- క్రైస్తవుడైన జగన్ క్రైస్తవులు చెప్పింది కూడా పాటించరా?

(ఆర్ఆర్ఆర్)






వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ పుణ్యాన.. తిరుమలలో అన్యమతస్తుల డిక్లరేషన్ వివాదాంశం మళ్లీ చర్చల్లోకి వచ్చింది. అసలు ఈ డిక్లరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిందే క్రైస్తవులయిన బ్రిటిషర్లు. వారు క్రైస్తవులయినప్పటికీ, తిరుమల దర్శనాలకు వెళ్లే ముస్లిం-క్రైస్తవులు డిక్లరేషన్ ఇవ్వాలని నిర్దేశించారు. ఇదంతా చరిత్రలో లిఖించి, గ్రంధస్తం చేసిందే. మరి అదే క్రైస్తవ మతానికి చెందిన క్రైస్తవ విశ్వాసి జగన్‌కు తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చేందుకు బాధేమిటి? భార్యతో కలసి తిరుమలకు వెళ్లేందుకు అభ్యంతర మేమిటి?

అసలు ఈ డిక్లరేషన్ విధానం.. దాని చరిత్ర ఏమిటో చూద్దాం.

తిరుమలలో డిక్లరేషన్ విధానం.. 1890 లో విలియం కెయిన్ అనే బ్రిటీష్ పొలిటీషియన్, బాప్టిస్ట్ క్రైస్తవుడు రాసిన పుస్తకం. పిక్చరెస్క్ ఇండియా దాని పేరు. ఇంగ్లడ్ నుండి భారతదేశాన్ని సందర్శించడానికి వచ్చే బ్రిటీష్ టూరిస్టుల కోసం, రైల్వే రూట్లు, స్టేషన్లు, ఆ దారిలో ఉన్న దర్శనీయ స్థలాల గురించి, ఇంగ్లీషులో రాసిన 650 పేజీల పుస్తకం ఇది.

పుస్తకంలో రచయిత కెయిన్ పేజీ నంబర్ 488-489లో తిరుపతి గురించి వివరిస్తూ 14,000 మంది జనాభా ఉండేవారని, యూరోపియన్లు తిరుమలను 'అప్పర్ తిరుపతి' అని పిలిచేవారని రాశాడు. తిరుమల దేవాలయంలోకి మహమ్మదీయుల్ని, క్రైస్తవుల్ని అనుమతించరని రాశాడు. ఒకవేళ దర్శించాలనుకుంటే తిరుపతి జిల్లా మేజిస్ట్రేటుకిగానీ, నార్త్ ఆర్కాట్ జిల్లా కలెక్టరుకిగానీ ముందే తెలియజేయాలని రాశాడు.

ఈ విషయం అతను చెబుతున్నది.. ఇంగ్లాండ్ నుండి వస్తున్న (క్రైస్తవ)యాత్రికులకు! అంటే తమ బ్రిటీష్ ప్రభుత్వ పాలనలోనే ఉన్న తిరుమలలో పాటించే మతపరమైన కట్టుబాట్లు, నియమాలు, ఆచారాలను ప్రస్తావిస్తూ.. ఒకవేళ మీరు వెళ్ళాలి అనుకుంటే ప్రొసీజర్ అనుసరించి వెళ్ళండి అని, ఒక బ్రిటీష్ క్రైస్తవుడే స్వయంగా చెబుతున్నాడు.

పైగా తిరుపతి జిల్లా మేజిస్ట్రేట్, నార్త్ ఆర్కాట్ జిల్లా కలెక్టర్ కూడా బ్రిటీష్ క్రైస్తవులే అయి ఉంటారు కదా? అయినా ప్రొసీజర్ ప్రకారం వారికి కబురు తెలియజేసి వెళ్ళమంటున్నాడు. నూటముప్పయి ఏళ్ళ కిందట, బ్రిటీష్ పాలనలోనే తిరుమల ఆచారాలను గౌరవిస్తే.. ఇప్పుడేం మాయరోగం వచ్చింది? అంత మాత్రం సహనం, సర్దుబాటు, పరస్పర గౌరవం ఇచ్చుకోలేనంత జబ్బేం చేసింది? ఎవరిని "టేకెన్ ఫర్ గ్రాంటెడ్"గా తీసుకుంటున్నారు? ఎందుకింత అధికార మదమెక్కింది? ఒకపక్క ఒకవర్గం మనోభావాలు దెబ్బతీస్తూ, ఇంకోపక్క మీ రాక్షస క్రీడని కన్సాలిడేట్ చేసుకునే ప్రయత్నమే కదా?!

## విద్యార్థులు గంజాయి తాగుతున్నారని రేవంత్ వద్ద ఆధారాలు ఉన్నాయా?

- సీఎం వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ఆకునూరి మురళి ఎక్కడికి పోయారో తెలియడం లేదు
- కాలేజీలకు ఒక్క రూపాయి ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వలేదు
- బీఆర్ఎస్‌వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,మహానాడు: రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక విద్యా వ్యవస్థను గాడిలో పెడతామని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని అన్నారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కాలేజీలకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వలేదు.




ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో ఒక్క రివ్యూ లేదు. విద్యా కమిషన్ ఏర్పాటు అయినా ఇప్పటి వరకు పత్తా లేదు. ఆకునూరి మురళి ఎక్కడికి పోయారో తెలియడం లేదు. మహిళా కమిషన్ చైర్మన్ ప్రైవేటు కాలేజీలకు వెళ్లి పరిశీలించారు. మహిళా కమిషన్ కు ఉన్న సోయి విద్యా కమిషన్‌కు లేదు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు, గంజాయి తాగుతున్నారని సీఎం అంటున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు గంజాయి తాగుతున్నారని సీఎం వద్ద ఆధారాలు ఏమైనా ఉన్నాయా? సీఎం వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి.

మహిళా కమిషన్ చైర్మన్ గురుకుల పాఠశాలలను సందర్శించాలి. ఇష్టం లేకనే ఆకునూరి మురళీ విద్యా కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం లేదా? రాష్ట్రంలో విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు ఇవ్వడం లేదు.

బాసర ఐఐఐటీకి రేవంత్ రెడ్డి సీఎం కాక ముందు గోడలు దూకి వెళ్లారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక బాసర ఐఐఐటీకి ఒక్కసారి వెళ్ళలేదు. కేసీఆర్ తీసుకువచ్చిన ఓవర్సీస్ స్కాలర్ షిప్ ను రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదు.

## హెూం, డిప్యూటీ, సీఎంలు ఏం చేస్తున్నట్టు?

- పుంగనూరు బాలిక కిడ్నాప్, హత్య పై మాజీ మంత్రి రోజా దిగ్భ్రాంతి



చిత్తూరు,మహానాడు: ముఖ్యమంత్రి సొంత చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఏడేళ్ల పాపను కిడ్నాప్ చేసి కిరాత కంగా హత్య చేసిన ఉదంతం గుండెను పిండేస్తోంది. ఆడపిల్లలు ఉన్న తల్లితండ్రులు పిల్లలను స్కూల్‌కి పంపాలంటే భయమేస్తోంది

ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రక్షణ లేకపోతే ప్రభుత్వ అసమర్థత కాదా? గత నెల 29న అదృశ్య మైన పాప, నాలుగు రోజులపాటు ఆ సమీప ప్రాంతాల్లోనే ఉన్నా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గుర్తించలేకపోయారు. వారం తర్వాత ఇంటికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే బాలిక శవమై కనిపించిందంటే ఈ హెూం, డిప్యూటీ, సీఎంలు ఏం చేస్తున్నట్టు? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? పోలీసులు ఉన్నారా?

పోలీసులను రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, తప్పుడు కేసులు పెట్టడానికి ఉపయోగిస్తున్నారు. మహిళల, పసిబిడ్డల భద్రత కోసం ఎవరూ లేరు. తప్పుడు కేసులు పెట్టడానికి మదనపల్లి ఫైల్స్ అని ప్రత్యేక హెలికాప్టర్‌ను పంపిన ప్రభుత్వం ఫైల్స్ కి ఇచ్చిన విలువ ఆడబిడ్డలకు ఇవ్వదా?

ముచ్చుమర్రి ఘటన లోనూ న్యాయం చేయని ప్రభుత్వం ఆవసరమా లోకేష్ నియోజకవర్గంలో 24 గంటల్లో, ముగ్గురు మహిళలపై అత్యాచారం జరిగిందంటే పాలించే అర్హత వీళ్ళకు ఉందా? హెూంమంత్రి పక్క నియోజకవర్గం లో రాంబిల్లి లో, ఒక యువతి కాపాడమని కోరినా పట్టించుకోకపోవ డంతో జైలు నుంచి వచ్చి నిందితుడు చంపేశాడు.

జగన్ మోహన్ రెడ్డి 9 వ తేదీ పుంగనూరు కు వస్తున్నాడని తెలిసి, ప్రభుత్వం, హెూం మంత్రి పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపుతో దిశ చట్టాన్ని, మహిళా పోలీసులను నిర్వీర్యం చేయకుండా బలోపేతం చేయండి. మిమ్మల్ని కన్న తల్లి కూడా ఆడదే అని గుర్తు తెచ్చుకుని మహిళా రక్షణను పెంచండి. తక్షణం పుంగనూరు ఘటన నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నా.

## గుంటూరు ఛానల్ అభివృద్ధికి కృషి

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మహానాడు: గుంటూరు ఛానల్ అభివృద్ధి అందరి కల.. రాబోయే జనవరి నుంచి పూడికలు తీయించి నిర్వహణ బాధ్యత తీసుకుంటాం.. నల్లమడ డ్రైన్, గుంటూరు నల్ల సమస్యను పరిష్కరించి, గుర్రపు డెక్క రాకుండా శాశ్వత పరిష్కారం ఎలా అందించాలన్న అంశంపై అధికారులతో నిరంతరంగా పరిశీలిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ఖర్చులు, నిధుల నిమిత్తం నాబార్డ్ అధికారులతో సంప్రదింపులు జరిపాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పుల వల్ల ప్రస్తుతం ఎక్కువ నిధులు సేకరించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. అయినా సరే ఏదో ఒక రూపేనా నిధులు సేకరించి సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేస్తామని చెబుతున్నానన్నారు.

ప్రతిపాడు నియోజకవర్గ చెరుకూరు మండలంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. మీ అందరి ఉత్సాహం చూస్తుంటే ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పటి రోజుల గుర్తుకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో చెప్పిన కబుర్లు విని.. విని ప్రజలు విసిగిపోయి ఉన్నారు. నేను చేయబోయేదే చెబుతాను. జరగబోయే నిజం మాత్రమే చెబుతాను. అబద్దాలు చెప్పాల్సిన పనిలేదు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2,800 కోట్లు మన రాష్ట్రానికి మంజూరయ్యాయి. వాటిలో పార్లమెంట్‌లోని ఒక్కో గ్రామానికి రూ.60 లక్షలు మంజూరు చేయించు




కోగలిగాం. నా తరపున కూడా ఎన్నో రోడ్లు మంజూరు చేయించాం. పలు సాంకేతిక కారణాల వల్ల ఆగిన రోడ్లను కూడా మంజూరు చేయించి ప్రత్తిపాడు నియోజకవర్గంలో రోడ్లు వేయిస్తాం. గుంటూరు పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలోనూ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

నియోజకవర్గంలో కొన్ని భూములు ఉన్నాయని ఎమ్మెల్యే రామాంజనేయులు గుర్తించారు. అవకాశాన్ని బట్టి ఏఏ పరిశ్రమలు వస్తే ప్రజలకు ఉపయోగపడతాయో చూసి, తగు నిర్ణయం తీసుకుంటాం. నా సొంత నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన స్కూళ్ళను ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటుచేయడంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూడా నిర్మింపజేస్తాను. వైసీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాం. అందుకు అవసరమయ్యే న్యాయపరమైన



ఖర్చులను కూడా నేను చూసుకుంటాను. రామాంజనేయులు కలిసి వస్తానని చెప్పారు. ఇద్దరం కలిసి కేసుల సమస్యలను పరిష్కరిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాపై నమ్మకం ఉంచి అందించిన కేంద్ర సహాయ మంత్రి బాధ్యతను నిర్వహిస్తూనే, నిరంతరం మీ అందరికీ అందుబాటులో ఉంటాను.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఉగ్గిరాల సీతా రామయ్య, వందనాదేవి, వట్టిచెరుకూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరావు, సర్పంచ్ ఆరుమల్ల విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏదుబాటి శివయ్య, నియోజకవర్గ యువజన నాయకుడు నాగిశెట్టి నాగరాజు, వట్టిచెరుకూరు మండల జనసేన కన్వీనర్ పత్తి భవన్నారాయణ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీ తదితరులు పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024 ||


# మంత్రి పెమ్మసాని చొరవ...

## జీడీఎస్ సిబ్బందికి పోస్టల్ శాఖలో ఉద్యోగాలు

- అభ్యర్థుల నిరీక్షణకు తెర
- ఉద్యోగుల కృతజ్ఞతలు

**గుంటూరు, మహానాడు:** గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని ఆదివారం పలువురు పోస్టల్ ఉద్యోగులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పెమ్మసాని పట్టించుకోవడం వల్లనే ఏడాదిన్నరగా పెండింగ్‌లో పడున్న తమ నియామకాలు తమకు దక్కాయని ఉద్యోగులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పెమ్మసానిని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. వివరాలివి. జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్) సిబ్బంది(తాత్కాలిక ఉద్యోగులు) గా పనిచేస్తున్న వారికి పోస్టల్ శాఖలో శాశ్వత ఉద్యోగ అవకాశాల నిమిత్తం గతంలో ఆ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి 3,500 మంది అభ్యర్థులు ఏడాదిన్నర క్రితం పరీక్షలు రాసి, ఉత్తీర్ణులయ్యారు. అయితే పలు సాంకేతిక కారణాల వల్ల ఆ అభ్యర్థులకు సుమారు ఏడాదిన్నర నుంచి నియామకాలు లభించలేదు. ఆ అభ్యర్థులు ఢిల్లీ తదితర రాష్ట్రాలకు తమ నియామకాల నిమిత్తం పలువురు అధికారులను కలిసినా ఉపయోగం లేకుండా పోయింది.

ఈ క్రమంలో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని ఆ అభ్యర్థులు గత నెలాఖరులో కలిసి తమ వినతులను అందజేశారు. తమ సమస్యలను పూర్తిగా వివరించి ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నామో సవివరంగా తెలిపారు. సమస్యను అర్థం చేసుకున్న పెమ్మసాని వెంటనే స్పందించి ఢిల్లీలోని పోస్టల్ శాఖ ఉన్నతాధికారులతో అప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడారు. అనంతరం అభ్యర్థులతో మాట్లాడుతూ 'మూడు వారాల్లో మీ సమస్యను పరిష్కరిస్తాం. వీలైనంత త్వరగా నియామకాలు జరిగేలా చూస్తాం.' అని హామీ ఇచ్చారు.



ఆ హామీకి కట్టుబడుతూ పెమ్మసాని పోస్టల్ శాఖలోని అధికారులను సమన్వయం చేస్తూ, త్వరితగతిన సమస్యను పరిష్కరించారు. ఫలితంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తీర్ణులైన ఉద్యోగులకు నియామక ఆదేశాలను పోస్టల్ కేంద్ర శాఖ ఇటీవల జారీ చేసింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ నాయకుడు మనసు పెట్టి పనిచేస్తే ఫలితాలు ఎంత వేగవంతంగా ఉంటాయో అనడానికి ఈ ఘటనలో నిదర్శనమని తెలిపారు. పెమ్మసాని తీసుకున్న చొరవ కారణంగానే తమకు జీవితాలు నిలబడ్డాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఉద్యోగులు ఆయన్ను కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పులివెందుల, గుంటూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన ఆ అభ్యర్థులు గత ప్రభుత్వంలో ఏడాదిన్నరగా ఎంత మంది నాయకులను, అధికారులను కలిసిన నియామకాల గురించి ఏ ఒక్కరు పట్టించుకోలేదని అభ్యర్థులు తెలిపారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ వ్యవస్థలోని చిన్న సమస్యలను సవరిస్తే ఫలితాలు ఇలాగే ఎక్కువగా ఉంటాయని అన్నారు. తమ వంతుగా ప్రజలకు ఏ మంచి కార్యక్రమం చేయాలన్నా ముందుంటామని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

తొలి దశలో 1,200 మందికి నియామకాలు జారీ చేసిన పోస్టల్ డిపార్ట్మెంట్, త్వరలోనే మిగిలిన అభ్యర్థులకు కూడా నియామకాలు జారీ చేస్తుందని చెప్పారు.



# సికింద్రాబాద్ నుంచి గోవాకు రైలు

- వారానికి రెండు పర్యాయాలు
- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, మహానాడు:** కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్ నుంచి గోవాకు సికింద్రాబాద్-వాస్కోడగామా (గోవా) స్పెషల్ ట్రైన్ వేసింది. వారంలో రెండుసార్లు ఉండే ఈ రైలును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ నుంచి ప్రారంభం అవుతుంది. అలాగే అటు వాస్కోడగామా నుంచి ఉదయం తొమ్మిది గంటలకు రైలు బయలుదేరుతుంది.

బుధ, శుక్రవారాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ ఎక్స్ ప్రెస్ రైలు సికింద్రాబాద్ లో బయలుదేరి కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుంతకల్, బళ్లారి, మడగావ్ స్టేషన్లలో ఆగుతుంది. ఇక, వాస్కోడగామా (గోవా)-సికింద్రాబాద్ రైలు గురు, శనివారాల్లో అందుబాటులో ఉంటుంది.

# 21,768 మంది వరద బాధితుల బ్యాంకు ఖాతాల్లో పొరపాట్లు!


- సరిచేసి వారి ఖాతాల్లో నేడు పరిహారం జమ
- వెల్లడించిన అధికారులు

**అమరావతి, మహానాడు:** విజయవాడ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల్లో 21,768 మంది బాధితులు తమ బ్యాంకు ఖాతాలను తప్పుగా నమోదు చేసినట్టు అధికారులు గుర్తించారు. వాటిని మళ్లీ క్షేత్రస్థాయిలో బాధితులతో తనిఖీ చేసి సరి చేశారు. ఈ బాధితులందరికీ సోమవారం సాయంత్రానికి వారందరి ఖాతాల్లోకి వరద సాయం జమ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. వీరి ఖాతాల్లోకి మొత్తం రూ.18,69,89,000ల సొమ్ము జమ చేయనున్నట్టు ప్రభుత్వ అధికారులు తెలిపారు.

వరదల్లో నష్టపోయిన బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తప్పనిసరిగా సాయం అందించాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారని, ఆ ప్రకారం ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని చెప్పారు. బాధితులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదని వెల్లడించారు.

# తిరుపతి విమానాశ్రయానికి బెదిరింపు లేఖ

**తిరుపతి, మహానాడు:** తిరుపతి విమానాశ్రయానికి బెదిరింపు లేఖ వచ్చింది. అగంతకుడు ఈ-మెయిల్ ద్వారా లేఖను పంపాడు.




సీఐఎస్ఎఫ్ అధికార వెబ్‌సైట్‌కు లేఖ అందింది. అయితే, ఎయిర్ పోర్టు అథారిటీ అధికారులు ఈ సంగతిని గోప్యంగా ఉంచి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ-మెయిల్ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.




వినుకొండ పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నాలుగు నూతన బస్సులను ఆదివారం వినుకొండ శాసన సభ్యుడు జీవి ఆంజనేయులు, మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పెనుగంచిప్రోలులో మెగా వైద్య శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**పెనుగంచిప్రోలు, మహానాడు:** జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం అండ్ పెనుగంచిప్రోలు గ్రామంలో ఎంపీపీ స్కూల్ వద్ద ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శిబిరాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య చొరవతో విజయవాడ స్రవంతి హాస్పటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని రకాల విభాగాలకి సంబంధించిన రోగులకి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు

**- తూర్పు శాసన సభ్యుడు నజీర్ అహ్మద్**

**గుంటూరు, మహానాడు:**

పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందాలని, ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం హర్షణీయమని గుంటూరు తూర్పు శాసనసభ్యులు నజీర్ అహ్మద్ తెలిపారు. పాత గుంటూరు యాదవ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వ హించిన వైద్య శిబిరాన్ని నజీర్ అహ్మద్ ప్రారంభించారు. ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన బాధితురాలికి కృత్రిమ కాలు అమర్చడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మానవత మెడికల్ చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి, మానవత చైర్మన్ పావులూరు రమేష్, అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరికలు

**నెల్లూరు, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. 28వ డివిజన్ కు చెందిన మల్లు మోహన్ రెడ్డి, 29వ డివిజన్ కు చెందిన సి.హెచ్. సూరి



బాబు, కృష్ణ రెడ్డి, 20వ డివిజన్ కు చెందిన తాళ్లూరు సురేష్, భాస్కర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, సజ్జాపురం గ్రామానికి చెందిన గుంజి పోలయ్య, గుంజి శ్రీధర్, కొండ్లపూడి గ్రామానికి చెందిన అల్లూరు దినేష్ రెడ్డి, ఉప్పుటూరు గ్రామానికి చెందిన సుంకర శీనయ్య, మదనపల్లి శివప్రసాద్, వల్లెపు అశోక్ కుమార్, అచ్చి ఉప్పుటూరుయ్య, గొల్లకందుకూరు గ్రామానికి చెందిన అశోక్, ప్రసాద్, రహమతుల్లా, జయరామయ్య చేరారు. వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# విజయ దశమి అందరి జీవితాల్లో ఆనందం నింపాలి

- విమ్స్ డైరెక్టర్ రాంబాబు

**విశాఖపట్నం, మహానాడు:** విజయ దశమి పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు ఆకాంక్షించారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జర్నలిస్టుల దసరా పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడిలో ఉంటూ విశ్రాంతి లేని బిజీ జీవితం గడుపు తున్నారని వారికి, వారి కుటుంబాలకు ఇటువంటి పర్వదినాలు ఆహ్లాదం, ఆనందం కలిగిస్తాయన్నారు. జర్నలిస్ట్ లు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాంబాబు సూచించారు. విమ్స్‌లో జర్నలిస్ట్‌లకు పూర్తి స్థాయిలో ఉచిత సేవలు నిరంతరం అందిస్తామన్నారు.

ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విజయ దశమి పర్వదినంతో ప్రతీ ఒక్కరు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల జీవిత లక్ష్యమైన ఇండ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వ పెద్దలను పలుమార్లు కలిసి విన్నవించామని తెలిపారు. అది త్వరలోనే కూటమి ప్రభుత్వం ద్వారా సిద్ధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం గట్టిగా ప్రయత్నిస్తామన్నారు. త్వరలో మంత్రులు ద్వారా జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.




జర్నలిస్టుల సంఘం నగర అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జాతీయ జర్నలిస్టుల సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఈ దసరా సందర్భంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంగీత సాహిత్య నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన వారికి పలు బహుమతులను అందించారు.

అర్బన్ యూనిట్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ రావు, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, జర్నలిస్టుల ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, పితాని ప్రసాద్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.రామ కృష్ణ, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్, కార్యదర్శి శ్రీనివాసరావు, వివిధ కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఆరోగ్య హక్కుకు రక్షణ మా బాధ్యత

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి,మహానాడు:**

మన మంచి ప్రభుత్వం - మన ప్రభుత్వంలో భాగంగా ప్రజల ఆరోగ్య హక్కును రక్షించేందుకు మేం చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన దొనకొండలో ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆర్‌సీఎం స్కూల్ లో ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని టీడీపీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి ఏమన్నారంటే... ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, యువతకు భవిత, స్ఫూర్తి ప్రదాత విద్యా శాఖ మాత్యులు లోకేష్ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ జేజేలు అందుకుంటున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఛిన్నాభిన్నం అయింది. అన్ని రంగాలనూ నాశనం చేసి అభివృద్ధి లేని రాష్ట్రంగా మార్చారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా పిలుచుకునే ఆంధ్రాను అప్పుల రాష్ట్రంగా మార్చడమే గాకుండా వారి పైశాచికత్వంతో విధ్వంసాన్ని సృష్టించారు. సీఎం, ఇతర మంత్రుల సహకారంతో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోదాం. ఇప్పటికే దర్శి ప్రాంతంలో అభివృద్ధి మార్గంగా ముందుకు వెళుతున్నాం.. ఇందులో భాగంగానే ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సహకారంతో మెడికల్ క్యాంపు లను నిర్వహిస్తున్నాం.

ఇచ్చిన మాట ప్రకారం 5000 మందికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశాం. ప్రజల ఆరోగ్య భద్రత కొనసాగింపులో భాగంగానే శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ప్రకాశం అంధత్వ నివారణ శాఖ సౌజన్యంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని దొనకొండలో చేపట్టాం. ఈ కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో ప్రతినెల చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు ప్రతి మనిషి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో విరాజిల్లేందుకు మా ప్రయత్నం కొనసాగిస్తూనే ఉంటాం.

జిల్లాకు చెందిన పెద్దలు, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి సహకారంతో దర్శి ప్రాంతాన్ని వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతానని మాట ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దైవానుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

- శంకరమఠంలో ఎమ్మెల్యే చదలవాడ ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, మహానాడు:** పట్టణంలోని శ్రీ శృంగేరి శంకరమఠంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆయన భార్య సుధా రాజేశ్వరి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శంకరమఠాన్ని సందర్శించారు. దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవానుగ్రహంతో, శృంగేరి శంకరమఠం పీఠాధిపతి ఆశీర్వచనంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి సాగునీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. రెండు పంటలు వేసుకునేందుకు పుష్కలంగా నీరు ఉందన్నారు. మంచినీటికి గ్రామాలు, పట్టణాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి ప్రభుత్వ పాలనకు ప్రకృతి సహకారం అందిస్తుందన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 07, అక్టోబర్ 2024 ||



# తెలుగుదేశంలో చేరిన పద్మరాజు



**గుడిమూల, మహానాడు:** రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం గుడిమూల పీఏసీఎస్ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యులు రుద్రరాజు పద్మరాజు తెలుగుదేశం పార్టీ(టీడీపీ)లో చేరారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి ఆదివారం కొత్తపేటలోని తమ నివాసంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

సఖినేటిపల్లి పార్టీ మండల అధ్యక్షుడు ముప్పర్తి నాని, ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, నియోజకవర్గ పార్టీ నాయకులు, ఆచంట నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకట రామరాజు, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, గుడిమూల గ్రామ అధ్యక్షుడు మేడిద రత్నరాజు, కార్యదర్శి గూడపల్లి రమణ, మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, నాయకులు రుద్రరాజు రామలింగరాజు(రాజా), తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి ప్రయోజనం

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ,మహానాడు:**
సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదొక ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ డిపోలో ఆదివారం నాలుగు కొత్త బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

వినుకొండ, పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని, రాష్ట్రంలో ఆర్టీసీ, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. వినుకొండ నుంచి గుంటూరుకు గంటలో చేరే రహదారుల అభివృద్ధి, వినుకొండ నుంచి గుంటూరు వరకు 90 కి.మీ. హైవేను నాలుగు వరుసలుగా విస్తరణ జరుగనుందని తెలిపారు. అలాగే, వినుకొండ నుంచి గుంటూరు వరకు 90 కి.మీ. రహదారి నిర్మాణానికి రూ.2,360 కోట్లు కేటాయింపు అయినట్టు చెప్పారు.





## ముందస్తు పరీక్షలతో
# కేన్సర్‌ను కట్టడి చేద్దాం..

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు

**గచ్చిబౌలి, మహానాడు:** కేన్సర్ వ్యాధి వయసు, లింగ బేధం లేకుండా లక్షలాది మంది జీవితాలను కబలించి వేస్తోందని, ముందస్తు పరీక్షలతో కేన్సర్ ను కట్టడి చేద్దామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ సంస్థ 'రన్ ఫర్ గ్రేస్ – స్క్రీన్ ఫర్ లైఫ్' అనే నినాదంతో గచ్చిబౌలిలో ఆదివారం నిర్వహించిన గ్రేస్ రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై, మాట్లాడారు. దేశంలో కేన్సర్ వ్యాధి లక్షలాది మంది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోందని.. దీన్ని కట్టడి చేసేందుకు మనమంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం డిజిటల్ హెల్త్ కార్డులను అందించడమే కాకుండా.. కేన్సర్ వ్యాధి కట్టడికి అనేక చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు.

కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే తగ్గించుకోవచ్చని డాక్టర్లు, నిపుణులు చెబుతున్నప్పటికి ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి ముదిరి ప్రాణాలను హరిస్తుదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వారు ఉచిత కేన్సర్ స్క్రీనింగ్‌లు చేస్తూ ప్రజలను కేన్సర్ బారిన పడకుండా అవగాహన కల్పించడంతో పాటు నిరుపేదల చికిత్సకు సహాయం అందించడం మంచి విషయమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రజలు కేన్సర్ బారిన పడితే.. చికిత్స కు డబ్బులు లేక వారి కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయన్న మంత్రి.. గ్రేస్ ఫౌండేషన్ వారు గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ మొబైల్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణులకు కేన్సర్ పై అవగాహన కల్పించడమే కాదు, కేన్సర్ నిర్ధారణ అయిన వారికి చికిత్సకు అండగా నిలుస్తుండటంపై అభినందించారు. గ్రేస్ కేన్సర్ రన్ అనేది ఒక కార్యక్రమం కాదు, కేన్సర్ పై పోరాడే ఉద్యమమని ఆయన అన్నారు.

అంతకు ముందు కేన్సర్ రన్‌లో పాల్గొన్న మంత్రి డీజే టిల్లు పాటకు నృత్యం చేసి యువతను ఉత్సహపరిచడంతో పాటు జెండా ఊపి రన్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లితో పాటు వేలాదిగా యువత రన్‌లో పాల్గొన్నారు.



విశాఖపట్నంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



ఎంపి కేశినేని శివనాథ్ శ్రీ వీరబాబు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నెలకొల్పిన అమ్మవారిని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవిగా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ దోమలగూడలోని అరవింద్ నగర్‌లో ఆదివారం అక్షర స్టడీ స్పేస్‌ను ప్రారంభించారు



హైదరాబాద్: డిప్యూటీ కలెక్టర్లు/స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ముఖాముఖి సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి



ఆదివారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై స్వామి అమ్మ వార్ల నగరోత్సవం వైభవోపేతంగా జరిగింది. మేళతాళాలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటం నడుమ నగరోత్సవం సాగింది. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనులు



# ఉద్యోగ భద్రత కల్పించాలి

- పవన్ కల్యాణ్‌ని కలిసిన ఏపీ ఆర్.డబ్ల్యు.ఎస్.ల్యాబ్ ఉద్యోగులు

**అమరావతి, మహానాడు:** ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖల మంత్రి పవన్ కల్యాణ్‌ని గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్



యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ జీతాలు క్లీయర్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉద్యోగం ఇప్పించండి సార్...

ఉద్యోగం తిరిగి ఇప్పించి ఆదుకోవాలంటూ జి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్ లో పదేళ్లుగా హెల్పర్ గా పనిచేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కల్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసన మండలి సభ్యుడు పిడుగు హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కల్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఉపాధిహామీ నిధులతో గ్రామాల దశ మారబోతోంది

- పాత రాజపేట, కొత్త రాజపేటలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

**పాత రాజపేట, మహానాడు:**
పనిచేసే ప్రజాప్రభుత్వంలో ఉపాధిహామీ నిధులతో గ్రామాల దశ మారబోతోందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్రం సహకారంతో పల్లెల్లో కొత్తవెలుగులు నింపాలని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని రీతిలో పంచాయతీలకు నిధులు, వేలకోట్ల రూపాయల ఉపాధిహామీ పనులకు ఆమోదం తెలపడమే అందుకు నిదర్శనమని ఆయన తెలిపారు.

చిలకలూరిపేట మండలం పాత రాజపేట, కొత్త రాజపేటలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. ఉపాధిహామీ నిధులతో 2 గ్రామాల్లోను సీసీ రహదారులు, మురుగుకాల్వలు నిర్మించనున్న పనుల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు జరిగాయని, ఆ రోజున మొత్తం రూ.4500కోట్ల విలువైన ఉపాధిపనులకు గ్రామసభల్లో తీర్మానాలు జరిగాయని, శరవేగంగా వాటిని ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. పేద కూలీలు, రైతులు, గ్రామాలకు ప్రయోజ నం చేకూర్చేలా ఈ పనులు ఉండాలని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారన్నారు. ఫలితంగానే జగన్ హయాంలో రాష్ట్రంలో ఉనికే ప్రశ్నార్థకంగా మారిన ఉపాధిహామీ పథకం ఇప్పుడు కొత్త అభివృద్ధి బాటలు పరచబోతోందన్నారు. ఉపాధీ హామీ ద్వారా మొత్తం 46 రకాలు పనులు చేపట్టే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు.



# ఆలపాటిని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం..

- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మహానాడు:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ సూచనల మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అలపాటి రాజాను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని జమిందార్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 2025 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్యే అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా రాష్ట్ర ప్రజలతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజార్టీని నిలబెట్టుకోవాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించుకోవాలన్నారు. కలలో కూడా గత ప్రభుత్వం అధికారంలోకి రాకూడదన్నారు.

కూటమి అభ్యర్థి పేదవారికి అండగా నిలిచేవారన్నారు. మహిళలు, యువత ప్రభుత్వానికి అండగా ఉన్నారని,వారి అభిమానం చిరస్థాయిగా హృదయాలలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎన్నికలలో పనిచేయాలని, కూటమికి మంచి మెజార్టీని ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# అంచనాలకు మించి నిరుద్యోగ యువత రాక!

- ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతం

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఇక్కడ ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. అంచనాలకు మించి నిరుద్యోగ యువత తరలి వచ్చారు.


ప్రముఖ కంపెనీలైన టెక్ మహేంద్ర, అమర్ రాజా, ఈసీపీఎల్, యాక్సిస్ బ్యాంక్, టాటా, ముత్తూట్ ఫైనాన్స్, రిలయన్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్, హీరో, డైకిన్, ఎయిర్టెల్, స్విగ్గీ, ఫోన్ పే వంటి సంస్థలు 42 పైగా తరలివచ్చాయి. ఈ కంపెనీలు గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరా బాద్, శ్రీ సిటీ, చెన్నై, బెంగళూరు, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఉద్యోగాలను కల్పించను న్నాయి. రూ.18,000 నుంచి మొదలుకొని 40,000 వేల పైన జీతాలు చెల్లిస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు, పరిసర ప్రాంతాల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. హెచ్ఆర్ అండ్ కో వారి సహాయ సహకారాలతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశాం...సంస్థ ప్రతినిధులు కార్తీక్, హర్ష 30 పైగా కంపెనీలను సమన్వయం చేసుకొని, ఈ జాబ్ మేళాకి తీసుకొని రావటం అభినందనీయం.

నియోజకవర్గ యువతను నిరుద్యోగ సమస్య నుండి బయటికి తీసుకుని రావటమే లక్ష్యమని, దీనికి ఇది తొలి అడుగుగా భావిస్తున్నామన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి ఈ మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందన్న సమాచారంతో దాదాపు నాలుగు వేల మంది ఇక్కడికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరో 2,000 మంది



ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మాధవి తెలిపారు. దాదాపు 1,200 మందికి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు ఇచ్చారు. మిగతా 800 మందికి ఇతర ఇంటర్వ్యూలు ఉంటాయి. వచ్చే నెల కూడా మరోసారి జాబ్ మేళా నిర్వహించబోతున్నాం.. ఉద్యోగాలు రానివారు అధైర్య పడవద్దు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనే లక్ష్యమని తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 07, అక్టోబర్ 2024||

# 2025 టాలీవుడ్ సమ్మర్

ప్రేక్షకులని ఎక్కువగా ఎట్రాక్ట్ చేసి థియేటర్స్ కి రప్పించాలంటే పర్టిక్యులర్గా కొన్ని సీజన్స్ లలోనే సాధ్యం అవుతుంది. అందుకే ఆ సీజన్స్ లలో స్టార్ హీరోలు తమ సినిమాలతో ప్రేక్షకుల ముందుకి రావడానికి ఆసక్తి చూపిస్తారు. అందులో భాగంగానే వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచి మన హీరోలు తమ సినిమాల రిలీజ్ ప్లాన్ ని షెడ్యూల్ చేసేసుకున్నారు. 2025 సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' తో రానున్నారు.

అలాగే విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో రెడీ అవుతున్నారు. మరోవైపు బాలయ్య చీదీఖ109' సినిమాతో సిద్ధం కాబోతున్నారు. మరికొందరు హీరోలు కూడా సంక్రాంతి రేసులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఆల్ మోస్ట్ సంక్రాంతి సీజన్ స్టార్ హీరోల సినిమాలతో హౌస్ ఫుల్ అయిపోయింది.

నెక్స్ట్ మంచి సీజన్ అంటే సమ్మర్ అని చెప్పాలి. సమ్మర్ ఆరంభంలో స్కూల్స్, కాలేజీలకి సెలవులు మొదల వుతాయి. దీంతో సినిమాలు చూడటానికి ప్రేక్షకులు ఎక్కువగానే ఆసక్తి చూపిస్తారు. అందుకే మార్చి నుంచి మే ఆరంభం వరకు సినిమా రిలీజ్ లు ప్లాన్ చేసుకుంటారు. 2025 ఈ సమ్మర్ సీజన్ లో పోటీకి అప్పుడే నలుగురు స్టార్ హీరోలు సిద్ధమైపోయారు. అందులో ముందుగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉన్నారు. పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ ను మార్చి 28కి ఫిక్స్ చేశారు. మోస్ట్ అవైటెడ్ మూవీగా 'హరిహర వీరమల్లు' ఉంది. దీని తర్వాత రెండు వారాల గ్యాప్ లో ప్రభాస్, మారుతి కాంబోనేషన్ లో సిద్ధం అవుతోన్న 'ది రాజాసాబ్' మూవీ రిలీజ్ కాబోతోంది. ఏప్రిల్ 10న 'ది రాజాసాబ్' రిలీజ్ కానుంది. నెక్స్ట్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా పోటీలో ఉన్నాడు. అతని ఎఱ12' మూవీ రిలీజ్ ను మార్చి 28గా ఫిక్స్ చేశారు. అయితే పవన్ కళ్యాణ్ కి పోటీగా ఈ సినిమాని సితార వాళ్ళు రిలీజ్ చేయకపోవచ్చు. కానీ మే లోపు అయితే ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ఛాన్స్ ఉందని టాక్.

నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ 3' మూవీ కూడా సమ్మర్ కే సిద్ధమవుతోంది. ఈ సినిమాని మే 1 రిలీజ్ చేస్తున్నట్లు కన్ఫర్మ్ చేశారు. ఇవి కాకుండా రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్' మూవీని ఏప్రిల్ 10న ఫిక్స్ చేశారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కాంబినేషన్ లో మల్టీ స్టారర్గా తెరకెక్కుతోన్న 'కుభేర' మూవీ సమ్మర్ సీజన్ లోనే రిలీజ్ అయ్యే అవకాశం ఉందని అన్నటున్నారు.

అలాగే బాలయ్య NBK109' చిత్రం సంక్రాంతి రిలీజ్ కుదరకపోతే సమ్మర్ తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ లెక్కన చూస్తుంటే 2025 సంక్రాంతి సీజన్ లో పెద్ద సినిమాలు బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ కావడం ఖాయం అని తెలుస్తోంది.








## గ్లామర్ గ్రేస్‌కి న్యూ డెఫినిషన్

సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతం పలు పెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చిత్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

## దేవర 2 ఎప్పుడంటే

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ వరుసగా నాలుగు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న తర్వాత 'ఆచార్య' మూవీతో ఎవ్వరూ ఊహించని స్థాయిలో డిజాస్టర్ సొంతం చేసుకున్నారు. ఈ మూవీ కొరటాల ఇమేజ్ ని కూడా దెబ్బతీసింది. అయితే ఈ ఎఫెక్ట్ నుంచి కోలుకొని మరల ఎన్టీఆర్ తో 'దేవర' మూవీ చేసి ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ సినిమా కథ పరంగా మిశ్రమ స్పందనలు వచ్చిన ఎన్టీఆర్ వన్ మెన్ షోతో థియేటర్స్ లో మంచి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే కలెక్షన్స్ కూడా 400 కోట్లు క్రాస్ అయ్యాయి. లాంగ్ రన్ లో ఈ మూవీ 550-600 కోట్ల మధ్యలో కలెక్షన్స్ రాబట్టే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. 'దేవర' మూవీని కొరటాల రెండు భాగాలుగా తెరకెక్కించనున్నట్లు గతంలో ప్రకటించాడు. అయితే 'దేవర 2' మూవీ స్టార్ట్ కావడానికి రెండేళ్లకి పైగా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. దీనికి కారణం ఎన్టీఆర్ బ్యాక్ టూ బ్యాక్ రెండు సినిమాలు లైన్ లో పెట్టడమే. ప్రస్తుతం ఎన్టీఆర్ హిందీలో చేస్తోన్న 'వార్ 2' షూటింగ్ దశలో ఉంది. దీని తర్వాత 'డ్రాగన్' మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ రెండు కంప్లీట్ అయ్యాకనే 'దేవర పార్ట్ 2' చిత్రాన్ని తారక్ స్టార్ట్ చేస్తాడంట. ఈ రెండేళ్ల కాలంలో కొరటాల ఇంకో సినిమా కంప్లీట్ చేయాలనే ప్లానింగ్ లో ఉన్నారని తెలుస్తోంది. అయితే ఆయన దర్శకుడిగా కెరియర్ స్టార్ట్ చేసింది యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తో అనే సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఆయన నుంచి వచ్చిన ఆరు సినిమాలు టైర్ 1 హీరోలతో చేసినవే. అయితే ఇప్పుడు టైర్ 1 హీరోలు ఎవరు ఖాళీగా లేరు. ఒక్కొక్కరు రెండు, మూడు సినిమాలు లైన్ లో పెట్టుకున్నారు. అలా అని టైర్ 2 హీరోలతో కొరటాల సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరనే మాట వినిపిస్తోంది. కొరటాల ఇమేజ్ కి సరిపోయే టైర్ 2 హీరో అంటే ఒక్క నాని కనిపిస్తాడు. అతను కూడా వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇలాంటి పరిస్థితిలో కొరటాల శివ దేవర 2 మూవీ స్టార్ట్ అయ్యేంత వరకు వెయిట్ చేయాల్సిందే తప్ప మరో సినిమా చేయడం కష్టం అనే ప్రచారం నడుస్తోంది. కొరటాల శివ కూడా 'దేవర 2' ని మరింత డిఫరెంట్ చూపించాలి అనుకుంటున్నాడంట. స్క్రిప్ట్ పరంగా మరల



కొన్ని మార్పులు చేర్పులు చేసి మరింత గ్రాండ్ గా కథని చెప్పాలని ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఒక వేళ టైర్ 1 హీరో దొరక్కుంటే 2026 వరకు దేవర 2 కథ పైన కొరటాల శివ వర్క్ చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పుకుంటున్నారు. ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియాలంటే తన నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి కొరటాల శివ క్లారిటీ ఇచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.







# ఈ ముగ్గురిలో దీపావళి ఫైట్

కోలీవుడ్ ఇండస్ట్రీ నుంచి దీపావళికి ప్రతిసారి స్టార్ హీరోల సినిమాలు రావడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత రెండు, మూడేళ్ళ నుంచి చూసుకుంటే చెప్పుకోదగ్గ పెద్ద సినిమాలు దీపావళి కానుకగా థియేటర్స్ లోకి రావడం లేదు. సూపర్ స్టార్ రజినీకాంత్ 'అన్నాత్తై' సినిమా 2021లో దీపావళి కనుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. తరువాత నుంచి తమిళ్ ఇండస్ట్రీ నుంచి స్టార్ హీరోల సినిమాలు దీపావళి రేసులో పోటీ పడలేదు. ఎక్కువగా టైర్ 2 హీరోల సినిమాలు మాత్రమే దీపావళికి సందడి చేస్తున్నాయి. 2024లో కూడా దీపావళికి కోలీవుడ్ నుంచి మూడు సినిమాలు వస్తున్నాయి. ఈ మూడింటిలో ఒకటి కూడా స్టార్ హీరో సినిమా కాదు. శివకార్తికేయన్ 'అమరన్' సినిమాతో దీపావళి కానుకగా అక్టోబర్ 31న రిలీజ్ అవుతోంది. రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో పవర్ఫుల్ ఆర్మీ బ్యాక్ డ్రాప్ గా'అమరన్' మూవీ తెరకెక్కింది. సినిమాపైన భారీ అంచనాలు అయితే నెలకొని ఉన్నాయి. తమిళ్, తెలుగు భాషలలో ఏకకాలంలో ఈ మూవీ రిలీజ్ అవుతోంది. సాయి పల్లవి ఈ చిత్రంలో శివ కార్తికేయన్‌కి జోడీగా నటించింది. మరోవైపు జయం రవి హీరోగా రాజేష్ దర్శకత్వంలో తెరకెక్కిన 'బ్రదర్' మూవీ అక్టోబర్ 31న థియేటర్స్ లోకి రాబోతోంది. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రంలో జయం రవికి జోడీగా ప్రియాంకా అరుళ్ మోహన్ నటించింది. వీటి తో పాటు కెవిన్ హీరోగా తెరకెక్కిన 'బ్లడీ బెగ్గర్' కూడా దీపావళికి రిలీజ్ కాబోతోంది. వీటన్నింటిలో 'అమరన్' సినిమాపైన ఎక్కువ బజ్ ఉంది. ఇండియన్ ఆర్మీ బ్యాక్ డ్రాప్ కథాంశంతో తెరకెక్కిన చిత్రం కావడంతో కచ్చితంగా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందని భావిస్తున్నారు. వీటితో పాటు దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'లక్కీ భాస్కర్' మూవీ అక్టోబర్ 31న రిలీజ్ కాబోతోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ చిత్రం ఐదు భాషలలో రిలీజ్ కానుంది. దుల్కర్ సల్మాన్ ని అన్ని భాషలలో మంచి ఇమేజ్ ఉన్న నేపథ్యంలో సినిమాకి కచ్చితంగా ఆదరణ వస్తుందని భావిస్తున్నారు. తమిళంలో కూడా దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' మూవీ ఆకట్టుకునే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144